అభ్యుదయ

అక్టోబరు 1977

60 పైసలు



ఆంధ్ర ప్రదేశ్
అభ్యుదయ రచయితల
సంఘం మద్రాసు
శాఖ పత్రిక

విడి ప్రతి:
60 పైసలు

సాలు చందా:
ఏడు రూపాయలు

ఏజెన్సీ నిబంధనలు

ఏజెన్సీ లేని ప్రతి చోటా 'అభ్యుదయ' విక్రయానికి ఏజెన్సీ యివ్వబడుతుంది.
ఐదు ప్రతులకు లోపు ఏజెన్సీ అంగీకరింపబడదు.
కావలసిన ప్రతులు మొత్తం మూల్యం నుండి 25 శాతం మినహాయించుకొని పైకం పంపాలి. పైకం అందితేనే కాని ప్రతులు పంపడం సాధ్యం కాదు.
ప్రతినెలా 15వ తేదీ లోపుగా కావలసిన ప్రతుల సంఖ్యను తెలుపుతూ పైకం మా కార్యాలయానికి చేరాలి.
పైకం (మనిఆర్డర్, డ్రాఫ్ట్ పోస్టల్ ఆర్డర్) 'అభ్యుదయ' పేర పంపాలి.

అడ్వర్‌టైజ్‌మెంటు రేట్లు

మొదటి పేజి	రు. 150
లోపలి పేజి	రు. 100
లోపలి అర పేజి	రు. 75
అట్ట చివర పేజి	రు. 250
2, 3 అట్ట పేజీలకు	రు. 200

లేక సంవత్సరంలో వాడుకునే 12 పేజీలకు, అట్టపేజీలకు 15 శాతం [illegible]

అభ్యుదయ

సంచిక 3 అక్టోబరు 1977 సంపుటి 1

కిటికీలు తెరవాలి

పూర్వపు రోజుల్లో—దొంగల భయం వల్ల నేమో, యిళ్ళు కిటికీలు లేకుండా వుండేవి. ఉండినా, చిన్న చిన్న కంతలు మాత్రమే పెట్టుకునే వారు. అటువంటి కొంపల్లోనే గడుపుకు పోయేవారు. గాలి, వెలుతురు చాలా అవసరమైనవన్న సంగతి తెలియని కాలం అది.

అనేక రాజ్యాలుగా వుండిన భరత ఖండం బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగమై పోయి, ఒకే పరిపాలన కిందికి వచ్చిన చాలా కాలం వరకు, తెలుగు భాషా సాహిత్యాలది గాలి, వెలుతురు తగలని కొంప స్థితి. ఉన్న చిన్న కంతలోంచి సంస్కృతపు గాలి మాత్రం వచ్చేది. పండితులు మాత్రం పీల్చుకోడానికి అందుబాటులో వుండేదది.

తెలుగు దేశపు సరిహద్దుల్లో తమిళం, కన్నడం, మరాటీ, ఒరియా, హిందీ భాషలు మాట్లాడే ప్రజలున్నారు. రాష్ట్రం లోపల ఉర్దూ మాటాడే వారూ పెద్ద సంఖ్యలో వున్నారు. ఇన్ని భాషలతో యింత సన్నిహిత సంపర్కం వున్న భాష యీ దేశంలో యింకోటి లేదు. కాని ఫలితం మాత్రం యించుమించుగా శూన్యం. కిటికీలు లేవు. ఉన్న కొద్దిపాటి కంతలు మరీ చిన్నవి. తక్కిన భాషల వారి పరిస్థితి కూడా మనం యీర్ష్య పడేలాగా లేదు. వారి గాలి వెలుగులు మన కక్కర్లేనట్టుగానే, మనవీ వారి కక్కర లేదు. భాషా సాహిత్యాలకు సంబంధించి దండిగానే వుంది అన్న ఏకత.

అయితే యీ పరస్పర సంపర్కం చాలా అవసర మనీ, జాతీయ సమైక్యతకిది ఉపకరిస్తుందనీ, అన్ని భాషలకీ యిందువల్ల లాభం కలుగుతుందనీ గుర్తింపు లేక కాదు. కాని అందుకోసం జరిగిన పని మాత్రం [illegible]

ప్రాప్తి

తిరుగనరి

వాడు
నాలుగు దొయ్యల్లో
వరేసి
నానా అవస్థలూ
పడుతాడు
చుక్క పొడువంగ లేచి
ఒక్కడే గూడేస్తాడు
నీళ్ళల్లో వాని
చెమట నీళ్ళూ కలిపి
పొలాని కెక్కిస్తాడు
వొంటి మీద
గుడ్డ లేకున్నా
పొలానికి కంచె వేస్తాడు
కంటికి నిద్ర లేకుండా
పంటను రక్షిస్తాడు
గుండె పొంగులెత్తగా
కుప్ప గొడుతాడు
గంపెడాశ మోసెత్తగా
కళ్ళంలో మురుస్తాడు
రాశి చేసేలోగానే
లారీ వచ్చింది
బస్తాలకెక్కిన వాని
స్వేదం
బయలుదేరింది
ఆకాశం వాణ్ణి చూచి
అయ్యో అని అరచింది
ఘోరాన్ని చూస్తున్న
కాలం
భోరున విలపించింది
వాడు మాత్రం మళ్ళీ
బీడువడ్డ పొలంవైపు
పగ్గం చేతపట్టుకొని
పసుల నదలిస్తున్నాడు.

ఒకప్పుడు కోలవెన్ను రామకోటీశ్వరరావు గారి 'త్రివేణి' అన్న ఇంగ్లీషు పత్రిక, కొన్ని దశాబ్దాల పాటు చాలా పెద్ద ప్రమాణాలతో, అనేక భారతీయ భాషలలోని సాహిత్య రచనలు ఇంగ్లీషులో ప్రచురణ చేసి భాషల, భావాల సమైక్యత కోసం చాలా పాటుపడింది. ఈ దేశంలో యీ సదుద్యమానికి మూల పురుషుడాయనే. ఆయన ఎంతో త్యాగంచేసి, శ్రమపడి నడిపిన ఆ గొప్ప పత్రిక నామరూపాల్లేకుండా పోవడం, యీ దేశంలో సంస్కారం ఎంతగా వుందో తెలుపుతుంది.

ఇలాగే నాలుగైదు దశాబ్దాల క్రితం, ఆంధ్ర ప్రచారిణీ గ్రంధమాల వంటి ప్రచురణాలయాలు యితర భారతీయ భాషల్లోంచి మంచి పుస్తకాల్ని తెలుగులోకి తెస్తుండేవి.

రాజకీయ కారణం వల్ల హిందీకి ప్రాముఖ్యం వచ్చి ప్రేమ్‌చంద్, రాహుల్ సంకృత్యాయన్ వంటి ప్రసిద్ధ హిందీ రచయితల పుస్తకాలు బాగా వచ్చాయి. దేశంలో సాంస్కృతికంగా అగ్రస్థానాన్నందు కొన్నందు వల్ల బెంగాలీ నుంచి అనువాదాలు కొల్లలుగా వచ్చి, ప్రచురణ కర్తలు హోరా హోరీగా పోటీ పడేంత వరకూ, వచ్చిపడిన లాభాలతో మేడలూ మిద్దెలూ లేపు కునేంతవరకు వెళ్ళింది పరిస్థితి.

విదేశ భాషల్లోంచి కూడా చాలా సాహిత్యం తెలుగు లోకి వచ్చింది. ప్రభుత్వ భాష అయినందువల్ల ఇంగ్లీషు లోంచీ, విప్లవ భావాల ఆకర్షణవల్ల రష్యన్‌లోంచీ అను వాదాలు చాలా వెలువడ్డాయి.

రానురానూ పరిస్థితిలో పెద్ద మార్పు వచ్చింది. ఇప్పుడు యితర భాషల సాహిత్యం నిషిద్ధమయ్యే పరిస్థితి ఏర్పడిందంటే, అతిశయోక్తి ఏమీ కాదు. డిటెక్టివ్, సెక్స్ సాహిత్యాలు కొంతకాలం క్రితమూ, యిప్పుడు కాలక్షేపం నవలలూ వరదగా వచ్చిపడి, తెలుగులోని మంచి సాహిత్యాన్నే కాకుండా, యితర భాషల్లోంచి తెలుగులోకి వచ్చే సాహిత్యాన్ని కూడా తుడిచి పెట్టే శాయి. సాహిత్య ప్రచురణ లాభాల వేటగా తయారైన నప్పుడు యింకోలాగా ఎలా జరుగుతుంది?

సాహిత్య ఎకాడమీ, నేషనల్ బుక్ ట్రస్ట్ వంటి ప్రభుత్వ పోషణలోని సంస్థలు ఉత్తమ స్వదేశీ, విదేశీ భాషల సారస్వతాన్ని కొద్దిగానో గొప్పగానో ప్రచురిస్తుం

జరగటం నిజమే కాని, వాటి ఆధ్వర్యంలో వచ్చిన పుస్తకాలు ఎక్కువ భాగం మూలుగుతూ బీరువాల్లో పడి వుండడం జరుగుతోంది. కారణం—చెలామణీ సమర్థతతో చెయ్య లేక పోవడం ఒక్కటే కాదు; సాధారణంగా మంచి పుస్తకాలై వుండడం వల్ల, పుస్తక వ్యాపారస్తుల ద్వారా తక్కువ రకపు పుస్తకాల చదువుకు అలవాటుపడ్డ పాఠకులకు అవి రుచించవు. అంచేత డబ్బయితే కోట్లకొద్దీ ఖర్చవుతోందే గాని, ఫలితం యించుమించు శూన్యం.

ఇందుకు తోడు అనువాదకుల సమస్య కూడా పెద్దదౌతుంది. మన భాషకొక దాన్నుండి యింకో దానికి తర్జుమా అవ్వాలంటే, మూలం లోంచి కాకుండా హిందీ లోంచో, ఇంగ్లీషు లోంచో చేసుకోవలసి వస్తోంది. ఏ దూరపు భాష విషయంలోనో కాదు, పొరుగు భాషల విషయంలోనూ యిదే దుస్థితి.

ప్రభుత్వం ఆజమాయిషీ కిందవున్న సంస్థల్నుంచి ఎక్కువగా ఆశించి కూడా లాభం లేదు. తాబేలు నడకలు, పీత నడకలూ నడవటం వాటి కలవాటు. అప్పుడప్పుడు వెనక్కు నడవడం కూడా కద్దు. ఇవి కాక వీటిలో తిష్ఠ వేసుకుని వున్న వాళ్లు తమ స్థానాన్ని, మార్కండేయుడు శివలింగాన్ని పట్టుకొని వదలనట్టు, ఒకంతట వదిలి పెట్టరు. వాళ్ళు ఎక్కువగా పడే పాటు యిదే.

సాహిత్య సంస్థలు, పత్రికలు, ప్రచురణాలయాలు ముఖ్యమైన, చాలా అవసరమైన యీ పనిని చెయ్య వచ్చును కాని, వాటి ఆలోచన, శ్రద్ధ యింకో వేపుగా వుంటున్నాయి. సాహిత్య సంస్థల ధ్యాస ఆర్భాటాలకు, ఆశ్రయింపులకూ పరిమితమై వుంటే, పత్రికల, ప్రచురణాలయాల ఏకాగ్ర దృష్టి లాభాల మీద. కొద్దిగా మినహాయింపు ఉండవచ్చును. కాని బాగడా వేసి చూస్తే గాని వాటిని కనిపెట్టలేం.

ప్రపంచంలో రెండు వేలకు పైగానూ, మన దేశంలో నూటికి పైగానూ భాషలున్నాయి. మన దేశ భాషల స్థితి గతుల గురించే మనకు తెలిసింది తక్కువ; పై దేశాల వాటి పరిజ్ఞానం గురించి చెప్పనక్కరలేదు.

ఇతర సాహిత్యాల నుంచి మనం తెలుసుకోవలసింది ఎంతో వుంది. లిపి లేని కొన్ని భాషలు లిపి తయారుచేసుకోవడమే కాకుండా సాహిత్యాన్ని కూడా సృష్టిస్తున్నాయి. ఇటువంటి వేవీ మనకు తెలియవు. మన నూతిలోనే

'చెప్పు మిత్రమా'

చెప్పు మిత్రమా, మింటి
రంగు ఏమిటి?
ఒంటిని కాల్చే సూర్య
రశ్మి రంగు ఏమిటి?
మింటినుంచి పడే వాన
ధారలా? చుక్కలా?
చెప్పు మిత్రమా? వెలు
తురు రంగేమిటి?
చీకటి రంగేమిటి? నా
ఒంటి రంగేమిటి?
నీ ఒంటి రంగేమిటి?
తెల్సుకోవాలని వుంది
చెప్పవా? ఎందుకంటే
నేను పుట్టు గుడ్డిని

మల్లాది వెంకట కృష్ణమూర్తి
(ఓ ఆంగ్ల కవితకి స్వేచ్ఛానువాదం)

మనిషి కోరిక

కొల్లూరి
సూర్యనారాయణ మూర్తి

చావు
అంటే భయం
మనిషికి
పుట్టుకతో పాటు
చావు కూడా
వుంటుందని
తెలిసి కూడా
ఏ నాటికి చావకుండా
ఏం సాధించాలనో....
ఈ మనిషి కోరిక!

మయకోవస్కీ

ఎక్కడెక్కడ బాధ ఉందో
అక్కడక్కడ నేనున్నాను,
కార్చిన ప్రతి కన్నీటి
బిందువులో నన్ను నేను
శిలువ వేసుకున్నాను....
మానవుణ్ణి హీనస్థితి నుండి
విడుదల చెయ్యడానికి
నిర్మాణాలు చేసేవాళ్ళు
తుడిచేవాళ్ళు
మెరుగు పెట్టేవాళ్ళ పక్కన
నిలబడతాను.
ఇప్పుడు నాదంటూన్న
ఇకముందు వచ్చేవారికి
మాదింతలవుతూన్న
స్వదేశం గురించి పాడుతాను.
ఎల్లప్పుడూ ప్రకాశించాలి
ఎల్లచోట్ల ప్రకాశించాలి
చిట్ట చివరిదాకా ప్రకాశించాలి
ఇదే నా మతం, మంత్రం
సూర్యుడిదీ ఇదే!

మనం ఊగులాడుతున్నాం. స్తంభించుక పోయి జడత్వంలో పడి వుండడం దేనికీ, ఎవరికీ మంచిది కాదు. ఇతర సాహిత్యాల జ్ఞానం, సంపర్కం వల్ల మేలు జరుగుతుందని మనం గ్రహించడం లేదు.

రెండో ప్రపంచ యుద్ధం తరవాత ఎన్నో దేశాలు స్వతంత్రమైనాయి. కొన్ని స్వతంత్ర దేశాల్లో వుండిన నిరంకుశ ప్రభుత్వాలు పోయాయి. ఇటువంటి పెద్ద పరిణామాలెన్నో జరిగాయి, జరుగుతున్నాయి. వాటి ఫలితాలు ఆ దేశాల సాహిత్యం, కళలు, సంస్కృతి, వాటి యావత్తు జీవనమూ ప్రతిబింబించక తప్పదు. మన సాహిత్యానికే కాదు, మన మనో పరిపాకానికే వాటి స్థితిగతుల్ని, మంచి చెడ్డల్ని తెలుసుకోవడం అవసరం, చాలా అవసరం. ప్రవహించ కుండా నిలిచిపోయిన నీటి లాగానే, కదలని మనస్సు మురిగిపోయి అపరిశుద్ధ మవుతుంది.

మన యింటిలోకి గాలి, వెలుతురు వచ్చేందుకు ఏర్పాట్లు చేసుకోవాలి.—కిటికీలు తెరవాలి.

* నిహత యోధులు *

వాల్ట్ విట్‌మన్

అనువాదం: శ్రీశ్రీ

ఆ యువకుల శవాలు
ఉరికొయ్యలనుండి వేలాడే
ఆ అమరజీవులు
తుపాకి గుళ్ళు దూసుకున్న
ఆ గుండెలు

చల్లగా నిశ్చలంగా
నిధనంలేని చైతన్యంతో
మరెక్కడో జీవిస్తూ
రాజుల్లాంటి ఇతర యువకుల్లో
జీవిస్తూ
ఎదిరించే ఇతర సోదరుల్లో జీవిస్తూ
మృత్యువువల్ల పునీతులై
ఎన్నెన్నో నేర్చుకొని
ఎన్నో ఎత్తులందుకొని

స్వాతంత్ర్యం కోసం నిహతులైన
వారి సమాధులు
స్వేచ్ఛా బీజాలు మొలకెత్తిస్తే
వాటిలోంచి మరిన్ని మరిన్ని
ప్రభవిస్తే
ప్రపంచమంతా ప్రసరిస్తే
గాలులు వాటిని మోసుకుపోతుంటే
వానలూ మంచులూ పోషిస్తుంటే
నిరంకుశత్వపు ఆయుధాలు
శరీరాన్ని రూపుమాపగలిగినా
అందులోంచి విడివడ్డ ఆత్మ
అవనీతలమంతా
అదృశ్యమానంగా ఆవరించి
గుసగుసలతో ప్రబోధిస్తుంది
జాగ్రత్త సుమా అని హెచ్చరిస్తుంది.

కన్నడ, తమిళ సారస్వత రీతులు

ఆంధ్ర ప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం మద్రాసు శాఖ ఆధ్వర్యాన నెల నెలా జరుగుతున్న గోష్ఠులలో 17వది, సెప్టెంబరు 4న పొట్టి శ్రీరాములు స్మారక మందిరంలో జరిగింది. శ్రీ పి. ఆర్. కృష్ణా రావు కన్నడ సాహిత్య రీతుల గురించీ, శ్రీ మదివాణన్ తమిళ సాహిత్య రీతుల్ని గురించీ ప్రసంగ వ్యాసాలు చదివేరు.

శ్రీ కృష్ణారావు కన్నడ సాహిత్యం తన పరిణామక్రమంలో ఒక సంధి దశలో ప్రవేశించిందనీ, భవిష్యత్తులో ఉత్తమ స్థాయి రచనలు రావడానికి తగిన పూర్వరంగం ఏర్పడినట్లు తాము భావిస్తున్నామనీ అన్నారు.

"ఇది ప్రధానంగా కవితారంగంలో ప్రతిబింబిస్తుంది. భావ వ్యక్తీకరణకు కొత్త కొత్త రీతులకై అన్వేషణ సాగుతూంది. ఈనాడు నవోదయ, నవ్య, ప్రగతిశీల, సమన్వయ, దళిత, శూద్ర మొదలైన అనేక కవితారీతులు పక్కపక్కనే ప్రచారంలో వున్నాయి. వీనిలో ఏ ఒక్కటీ సర్వోన్నతంగా ముందుకు రాలేక పోయింది."

మౌలికంగా కాల్పనిక దృక్పధాన్ని ప్రదర్శించే నవోదయ కావ్య సంప్రదాయం కె. వి పుట్టప్ప, డి. ఆర్. బేంద్రేవంటి ప్రముఖ కవులను సృష్టించింది. ఈనాటికీ కవితారంగంలో ఈ పంథాయే ప్రముఖంగా వున్నా, ఆధునిక ఆలోచనాధోరణులనూ, ప్రజల ఆశయాలూ, ఆదర్శాలనూ అందుకోలేక యువతలో ఉత్సాహం కలిగించలేక పోయింది.

స్వాతంత్ర్యానంతరకాలంలో శ్రీ గోపాలకృష్ణ అడిగ ప్రవక్తగా నవ్య పంథా ప్రారంభంలో యువతరాన్ని ఆకర్షించింది. కాని త్వరలోనే అది ఆత్మాశ్రయతను చేపట్టి, క్రమంగా క్షీణించింది. అయితే ఇది చాలమంది మంచి కవులను సృష్టించింది.

దీని తరువాత ఆధునిక కాలంలో అనేకానేక సాహిత్యరీతులు - వాటిలో కొన్ని కుల ప్రాతిపదికతో వచ్చేయి. బ్రాహ్మణ (పురోహిత షాహీ) వ్యతిరేకత పేరున ఛాందస, సనాతన పద్ధతులను వ్యతిరేకిస్తూ "శూద్ర పంథా" వచ్చింది. సమాజంలో విప్లవకర పరివర్తనలకు హరిజనుల విముక్తికి కీలక స్థానం ఇస్తూ దళిత పంథా పుట్టింది. భావ ప్రకటనకు నూతన పంథాల అన్వేషణ సాగుతూనే వుంది.

ప్రగతి (అభ్యుదయ) పంథా చాల బలహీనంగా వుండడంచేత, విప్లవాత్మక భావాలకు సరియైన మార్గదర్శకత్వం లభించడం లేదు.

కవితారంగంలో వచ్చిన పరిణామాల ప్రభావమే ఇతర సాహిత్య ప్రక్రియలలోనూ వుంది. కన్నడలో కథానికా ప్రక్రియ నూతనం. దీనికి 1920 దశాబ్దిలో శ్రీ మా సి వెంకటేశ అయ్యంగార్ ఒరవడి పెట్టేరనవచ్చు. ఈ నూతన కథన రూపం త్వరలోనే రచయితల్నీ, పాఠకుల్నీ కూడగట్టుకొంది.

ప్రథమంలో పాఠకులను వినోద పరిచేదిగానే వుండిన కథ త్వరలోనే అభ్యుదయ పంథాలో ప్రవేశించి, నూతన కథా వస్తువును కూర్చుకొంది. సమాజంలోని బాధలు, దోపిడి, పీడనలమీద ద్వేషం, క్రోధం, కథారూపం తీసుకొన్నాయి. కట్టిమణి, నిరంజన,

పాన్సే, తరాసు మొదలైన ప్రముఖ రచయితలు ఈ పంథాను సంపన్నం చేశారు, చేస్తున్నారు.

దీని వెనువెంట పాశ్చాత్య రచనా రీతుల ప్రభావంతో సైకోఎనాలిసిస్, ఎగ్జిస్టెన్షియలిజం మొదలైన భావాలతో నవ్య పంథా వచ్చింది. ఈ పంథాతో రచనా శైలి మారింది, పత్రికల ప్రభావంతో వీటి సంఖ్య చాల ఎక్కువగా వున్నా, పుస్తక రూపంలో వచ్చిన కథా సంపుటులు చాల కొద్ది.

అయితే సమాజంలోని సంఘర్షణలను నిజంగా, బలంగా చిత్రించగల తేజస్వి, లంకేష్, చిత్తాల్ వంటివారు ఈ పంథాకు బలం కూర్చేరు.

మహిళా రచయితలు అధిక సంఖ్యలో ఈ ప్రక్రియకు మొగ్గేరు. వారిలో కొద్దిమందే అయినా త్రివేణి, అనుపమ, ఇందిర, గౌరమ్మ వంటివారు ముఖ్యులు.

కన్నడ సాహిత్యంలో నవలా ప్రక్రియ రాసిలోనూ, వాసిలోనూ కూడ ఉచ్చస్థితిలో వుందనవచ్చును. సంప్రదాయికతను బలపరచేవారూ, సంస్కారణలను సమర్థించేవారూ, విప్లవాత్మకతను వరించేవారూ కూడ ఈ ప్రక్రియను చాల బలంగా వుపయోగించుకో గలుగుతున్నారు. శైలిలో, వస్తు వివేచనలో చాల ఉన్నత స్థాయిని పొందింది. దీనికి విశేషంగా పాఠకులున్నారు, భైరప్ప హిందూమత పునరుజ్జీవన దృష్టితో "వంశవృక్ష", "దాటు" మొదలైనవి వ్రాశారు. అనంతమూర్తి తమ 'సంస్కార' నవలలో సనాతన ఛాందసాచారాలకూ, వాస్తవ సమాజ స్థితికీ మధ్యనున్న సంఘర్షణను చిత్రించేరు. అనుపమా నిరంజన "మాధవి"లో అమానుష సామాజిక పరిణామాల మీద స్త్రీ తిరుగుబాటును, నిరంజన తన "చిరస్మరణె", "మృత్యుంజయ"లలో విదేశీ పీడనపై తిరుగుబాటును, బానిసత్వంపై తిరుగుబాటును చిత్రించేరు ఈ విధంగా విభిన్న ఆలోచనా ధోరణుల సంఘర్షణ చాల బలంగా కన్నడ సాహిత్యంలో సాగుతూంది. వాటి మీద చర్చలు నడుస్తున్నాయి.

నాటక రంగంలో ఎంతో అన్వేషణ సాగుతూంది. ఇందులో ఔత్సాహికులు వహిస్తున్న పాత్ర చాల అధికం. ఈనాడు ఎన్నో నాటకాలు వ్రాస్తున్నారు, వేస్తున్నారు. నాటక రచయితలలో 'శ్రీరంగ'కు మంచి పేరుంది. లంకేష్, తేజస్వి మొదలైనవారు మంచి నాటకాలు వ్రాశారు.

మన దేశంలోని ఇతర భాషలు అన్నింటిలో లాగనే కన్నడంలో కూడ విమర్శ ఆత్మాశ్రయ స్థితిలోనే వుంది, అయితే సాహిత్యం మీద చర్చ విశేషంగా ప్రోత్సహించబడుతూంది. 'సంక్రమణ', 'సాక్షి' వంటి పత్రికలు సాహిత్య విమర్శనకు విస్తృతి, విశిష్టత కలిగించడానికి ప్రయత్నిస్తూ, మంచి కృషి చేస్తున్నాయి.

కన్నడ సాహిత్యాభివృద్ధికి మూడు విశ్వవిద్యాలయాలూ చేస్తున్న కృషి ప్రశంసనీయం. దేనికది ఒక సాహిత్య మాస పత్రికను తెస్తూ, సాహిత్య విషయాలపై గోష్ఠులు జరుపుతూ, ఆ వ్యాసాలను పుస్తక రూపంలో తెస్తూ మంచి కృషి చేస్తున్నాయి.

ఇటీవలనే 'ప్రగతి పంథా' (అభ్యుదయ రచయితల వుద్యమం) పునరుజ్జీవం పొందింది. కాని, అదింకా శిశుదశలోనే వుంది. ప్రస్తుత పరిస్థితిలో వుద్యమంగా అది ప్రభావం కలిగించలేకపోయినా, వ్యక్తులు కొందరు మంచి కృషి చేస్తున్నారు. వారిలో నిరంజన, పాన్సేలను పేర్కొనాలి.

* తమిళ సాహిత్య రీతులు *

అనంతరం ప్రొఫెసర్ ఇరా. మదివాణన్ తెలుగులో తాము వ్రాసుకు వచ్చిన వ్యాసాన్ని చదివేరు.

"తమిళములో ప్రాచీన సాహిత్యం మొదలు విశ్వవిద్యాలయాలలో భాషా విజ్ఞాన చర్చల వరకూ అన్నింటా అభ్యుదయ కరణాలు కనబడుతున్నాయి" అని, శ్రీ సుబ్రహ్మణ్య భారతి దేశ స్వాతంత్ర్యం, ప్రజాభ్యుదయం కోసం తన వాక్కును అంకితం చేశారనీ. మత మౌఢ్యం, ఛాందస సంప్రదాయాల మీద ధ్వజమెత్తి, సంఘ సంస్కరణలకై గళం విప్పిన కవి భారతీదాసన్ అనీ, కులతత్వం మీద కత్తికట్టి హేతువాద దృక్పథాన్ని పెంచడానికై తమ కవితా శక్తిని వినియోగించినవారు తంద్రై పెరియార్ ఈ. వి. రామస్వామి నాయకర్, అన్నాదొరై, కరుణానిధి మొదలైనవారనీ వివరించారు.

తమిళంలో కథా, కల్పనా సాహిత్యం ఆంగ్ల భాషా సంపర్కంతో పలు ముఖాలుగా సామాజిక పరివర్తనలను బలపరుస్తూ వచ్చింది. పి. ఎస్. రామయ్య, పుదుమైప్పిత్తన్, రఘునాథన్, అఖిలన్, కల్కి, శాండిల్యన్, ఇంకా ఎందరెందరో ఈ సాహిత్య ప్రక్రియను సంపన్నం చేశారు.

డా. ము. వరదరాజన్, అగిలాండన్ మున్నగువారిని 'సాత్త్వికతా వాదుల్ని'గా చెప్పొచ్చును. వీరిలో వరదరాజన్ మధ్య తరగతి జీవితాన్ని చిత్రిస్తే, జయకాంతన్ కార్మికులు, పేదలు, మురికి పేటల జీవితం కథా వస్తువుగా తీసుకొని వ్రాస్తారు. ఈ ఇరువురి రచనలూ తమిళనాడులో చాల ప్రాచుర్యం పొందేయి.

అనుత్తమా లక్ష్మి, కోమగళ్ మొదలైన రచయిత్రులకు తమిళంలో చాలా ప్రఖ్యాతి వుంది. కోమగళ్ ప్రధానంగా సర్వోదయ చింతనతో, గాంధేయ మార్గాన్ని తమ కథలలో చిత్రిస్తారు.

సామాజిక విప్లవ రచయితల కన్న ఈ నాడు తమిళ భాష ప్రత్యేకతను ప్రోత్సహించగల అచ్చ తమిళ రచయితలు భాషా రంగంలో అద్భుతాలు చేస్తున్నారు. అచ్చ తమిళమును వాడుక భాషగా, రచనా భాషగా చేసేందుకు తొలి ప్రయత్నం చేసి విజయం పొందిన వారు మరైమలై అడిగళ్.

సంస్కృత శబ్దాల్ని బహిష్కరించి, కేవల తమిళ భాషనే ఉపయోగిస్తూ 'తెన్మొళి', 'తమిళ్ చిట్టు' మొదలైన పత్రికలు వస్తున్నాయి.

"బ్రాహ్మణులు తమ సంస్కృతాన్ని అభివృద్ధి చేసినందున ప్రపంచములో గొప్పవారుగా కనిపిస్తారు. తెలుగువారు తెలుగు భాషను, సాహిత్యమును, తమిళులు తమిళ భాషను, సాహిత్యమును అభివృద్ధి చేసినప్పుడే ఈ భాషలకు మంచి కాలము వస్తుంది. సంస్కృత భాష [illegible] మన శత్రువు కాదు. మన భాషల అభివృద్ధిని ప్రోత్సహించండి అనేదే ద్రావిడులు అందరికీ తమిళుల మనవి" అంటూ శ్రీ మదివాణన్ తన ప్రసంగాన్ని ముగించారు.

ప్రసంగాల తరవాత వచ్చిన ప్రశ్నలకు వక్తలు జవాబిచ్చారు.

కవిత్వాన్ని గురించి [illegible]

అభ్యుదయ ఆగస్టు సంచికనుంచి, బులెటిన్ ఆకృతినుంచి మాసపత్రిక స్థాయికి పెరిగి, అందంగా వెలువడటం ముదావహమైన సంగతి. మీ కార్యదీక్షకు నా హార్దిక అభినందనలు. పత్రికా నిర్వహణ మన దేశంలో ఎంత అసిధారావ్రతమో స్వయంగా తెలుసు కొన్నవాణ్ణి కాబట్టి నా అనుభవపూర్వకమే।

— సోమసుందర్

ఈ సెప్టెంబరు సంచికలో [illegible] రచన వస్తు [illegible] ప్రధాన కారణాలు రెండు. ఒకటి, [illegible] చ్ఛంద కవితా సంవిధానం అతివేల సౌలభ్యంతో అందరికీ అందుబాటు కావటం; రెండోది నోటికి వచ్చిన రెండు ముక్కలూ వచన ప్రాసి తానూ కవిననిపించుకోవాలనే ఉబలాటం యువకులలో పెరగడం.

మానసిక ప్రేరణలేని కాదీ ఎందరో యువకులు కవితారచనకు పూనుకుంటున్నారు. ముందంజా వేస్తున్నారు. అందుకు ఆనందమే। కారణమేమంటే నేటి కవితాసక్తి వారిని కవితా పాఠకులుగా తీర్చిదిద్ది, ఉత్తమ కృషివైపు చూపులు తిప్పగలదనే ఆశ కలుగుతోంది కనక।

అతే ముఖ్యంగా [illegible] కవిత అనే దానిలో — స్వరూపమే [illegible] నిర్మాణవసరి కావాలి గాని, స్వరూపం మరింత కవితాస్ఫూర్తితో సాంద్రతరం కావాల్సి ఉన్నదన్న సంగతి చాలామంది [illegible] లేదు. [illegible] కవిత్వాన్ని [illegible] ఉంటుంది [illegible] కవితా ప్రదర్శనలో అలసత్వం [illegible]. ఇది [illegible] రించుకోవాల్సిన దుస్థితి।

రెండోది [illegible] ప్రతి [illegible] అనుభూతి లేకపోయినా కలిగిస్తే కవితా ధర్మం నిర్వహింపబడినట్లే। ఈ యథార్థం కవితో పాటు గుర్తించలేని [illegible] సైగా అనేకానేక సామాజిక దుస్థితుల కారణంగా ప్రతి యువకుడ్ని సామాజిక స్పృహతో కవిత్వం రాయమని ప్రబోధించేవాళ్ళు అధిక సంఖ్యాకులు; 'నువ్వు రాయదలుచుకొన్న విషయం కవిత్వం అయ్యేటట్లు చూడటం నీ ప్రాథమిక కర్తవ్యం' అని బోధించేవాళ్ళు లేకపోతున్నారు.

కనుకనే నేడు సర్వత్రా — ఏమి రాయాలి అన్నదే విచికిత్స అవుతోంది కాని, ఎలా రాయాలి అనేది పరిగణనీయం కావటం లేదు. [illegible] రచయితల సంఖ్య అధికం మవు

తున్న దశల్లో; రైటర్స్ పర్యటనల అవసరం ఎంతో వుంది.

మదరాసు శాఖ ఏర్పాటుచేసిన గోష్ఠిలో చదువబడిన కవితలలో తొమ్మండుగురి కవితలను ఈ సంచికలో ప్రచురించారు. చాల సంతోషించ తగిన విషయం. ఇవన్నీ శ్రద్ధగా చదివితే—గోష్ఠిలో పాల్గొన్న మిత్రులు శ్రీ డి. ఆంజనేయులు గారన్న మాటతో దాదాపు ఏకీభవించవలసే వస్తోంది. "వచనంలో చెప్పలేని అందాలను కవితలో చెప్ప గలగాలి. ఈ గోష్ఠిలో చదివిన కవితలకు వేటికీ కవితకు ఉండవలసిన ప్రమాణాలు లేవు" అన్నారా మిత్రులు. ఒక వచన శకలాన్ని కవితా స్వాగవంతో తీర్చి [illegible] ప్రాథమిక [illegible] దర్శనం, [illegible] వారు [illegible]

[illegible] పంటల్లో చప్పబోయిన చింతపండు చల్లగా కాలిపోవడమూ, పటం కట్టి గోడకు కొట్టిన చదువూ—వంటి సుందరోక్తులు ఒకటి రెండున్నాయి. కవి—నిజం, చేసేది గుమాస్తాగిరి, పెనంపై నుండి, కవిత్వం చెబుతాను, జంతుధర్మం, ఈ శిక్షితలోవిది [illegible]కపోయినా—ఏమని యాచించను—అనే రచనలు కేవల వచనస్థాయిని పెంచుకోలేకపోయాయి. కవిగా ప్రఖ్యాతులైన శ్రీ ఏల్చూరి సుబ్రహ్మణ్యం కూడా, 'కాలాని కనుగుణంగా కవిత్వం రాస్తా' నని బాసచేసి, బొత్తిగా అపక్వ వాక్యాలు చేర్చడం న్యాయంగా లేదు. ఒక అగ్రజుని యిలా అనవలసి వచ్చినందుకు విచారంగానే వుంది. (వచనత ఉదహరించనది యింకో [illegible].)

ఈ సంచికలో కవితలుగా ప్రచురించబడిన రచనల్లో ఒక్క చామర్తి దుర్గాప్రసాద్ గారి ప్రార్థనా గీతమే నయం; కొంత గ్రుచ్చుకొని కొంత దెబ్బతిన్నా—Feeling ని EVOKE చేస్తోంది. మాట [illegible] నడుమ ఒక అవ్యక్తానుభూతిని [illegible] సాగింది. వారు కవితాభివ్యక్తిలోని సౌందర్యంకోసం జాగరూకులై ప్రయత్నిస్తే మంచి కవితలు వెలార్చగలరన్న ఆశ కలుగుతోంది.

ఏమైనా అభ్యుదయలో కవితలను ప్రచురించేటపుడు ద్రవ్యాత్మక వైభవాన్ని కాక—గుణాత్మక [illegible] పరిగణించి పరిశీలించవలసి దిగా కోరతాను.

గోష్ఠిలో మిత్రులు శ్రీ డి. వి. నరస[illegible] గురించి [illegible] చేశారు. [illegible]—ఇంజెక్షను [illegible] తగ్గినట్లు ప్రత్యక్ష ప్రమాణ[illegible] ఉంటుందని వారూ భావించి [illegible] ప్రయోజనమూ సత్ఫలితమూ ఉండాలని వారనుకోవటం లేదనే భావిస్తాను. టంగ్ క్లీనర్‌లాగో, టూత్ పేస్టులాగో కవిత్వానికి ఔ ప యో గి క ప్రయోజనం ఉండాలని ఎవరూ ఆశించరు కదా!

సాహిత్య ప్రయోజనం ఆంతరంగికమైనది. అంటేనే పరోక్షమైనదని భావం. సాహిత్యమే విప్లవాన్ని నిర్వహిస్తుందనుకోవడం దురాశ!

ఈ సంచికలో—స్త్రీ పురుష సంబంధాలపై శ్రీ సొదుం రామమ్మోహన్ వ్యాసం బాగుంది. ఈ విషయం గురించి మరింత ఆలోచన[illegible]నుంది, సుప్రసిద్ధ అమెరికన్ [illegible] సోషలిజం—Socialism and Ethics అనే ఒక గొప్ప గ్రంథం రాశాడు. ఇలాంటి అంశాలెన్నో చర్చించాడు. దానిని మిత్రు

కెవరైనా అనువదించి, తెలుగుపాఠకులకందిస్తే ఎంతో బాగుండును. కన్నడంనుంచి అనువదించిన అతడు—ఆమె—అసలు కథ కాదు, రచనలో శక్తి లేదు. ఇలాంటి అస్పష్ట రచనలు అనువదించి ప్రచురించడంవల్ల మూల భాషాసాహిత్యంపై చిన్నచూపు ఏర్పడే ప్రమాదం ఉంది.

అభ్యుదయ ప్రస్తుతం చిన్న దీపం! నేడిది గోరంతే కావచ్చు! రేపు కొండంత వెలుగునిస్తానని వాగ్దానం చేస్తోంది. కనక ప్రస్తుతం ఉన్న చిన్నపై జాతు—ఏదిపడితే దాన్నల్లా అచ్చువేసి—కలబరువు చేయకండి!

నేటి యువకులు—'ఓ కవీ నీవిలా రాయి, అలా రాయి!' అంటూ ప్రబోధాలు చేయడం గాని, 'కాలాని కనుగుణంగా కవిత్వం చెబుతా' నంటూ బెదిరించడం గాని అనవసరమే! కవిత్వం రాసి చూపించడమే అత్యవసరం!! కవిత్వాన్ని గురించిన కవిత్వం వద్దు! ఆ పని వ్యాసాల్లో చేద్దాం. మనకి కావలసిందీ, అందరమూ కోరుకొనేదీ అచ్చమైన కవిత్వం!! అదే శుభంకరం.

ఇక్కడ పూవులు కోయగూడదు!

నగర శివారుల్లో గల సరస్సులో సుతిమెత్తని పచ్చటి ఆకు సెజ్జపై వికసించిన తామర పూలు చూసి వుండబట్టలేక పొయ్యాను. ఒక పువ్వును కాడతో సహా కోసుకున్నాను. ఒక చేతిలో అందమైన ఆ పువ్వు, రెండో చేతిలో పొడవై, నిగనిగలాడే దానికాడ పట్టుకొని నేన్నడుస్తుంటే, రోడ్డంట పొయ్యేవారంతా నా చేతిలోని పువ్వును కనులార్పకుండా చూడసాగారు. బాల సేవట్నుంచి, నా వెనకాలే వస్తున్న సేఠు గారిలాంటి పెద్దమనిషి నా చేతిలోని పువ్వువేపు మిర్రిమిర్రి చూస్తూ నడుస్తున్నారు. గబగబా నా దగ్గరకొచ్చి మొదట పువ్వును, ఆ తర్వాత నన్ను పట్టిపట్టి చూడసాగారు. ఆయన మనస్సులో నన్ను తిట్టుకుంటున్నాడని నాకు బాగా అర్థమైపోయింది....పువ్వెందుకు కోశావని నన్ను గద్దించి అడుగుతున్నట్లనిపించింది. పువ్వుకోసి నిజంగానే నేను తప్పు చేశాననిపించింది....తప్పు కాదు—పెద్ద పాపమే చేశాననిపించింది!

—"దణ్ణాలండీ, శెట్టి గారూ," అంటూ నాపక్కనే నడుస్తూన్న అసామినాపాడు, ఒక పల్లెటూరి రైతు.

—"దణ్ణాలు, దణ్ణాలు! యీసారి ధాన్యం ఎవరిక్కొలిచావయ్యా?"

—"రతన్‌లాల్ గారికండీ."

—"ఏమయ్యా నేనంటూ ఒకణ్ణున్నానని మరిచి గూడా పొయ్యావన్నమాట!"

—"మరీ అంత మాటనకండి. గొంతు మీనకొచ్చి ఆయన కాడ ముందుగానే అప్పు తెచ్చుకున్నానండీ. ఆయన అప్పు మస్తాచేసి, యీసారి మీకే కొలుస్తానండీ."

—డబ్బులంత అవసరమొస్తే, నాతో మాటమాత్రం చెప్పగూడదంటయ్యా? నేనంత నాల్గచ్చి వున్నాననుకున్నావా? మళ్ళీ అట్టాంటి పొరపాటు పని చెయ్యొద్దు."

—"అయ్యో, అట్లా యెప్పటికీ సెయ్యనండీ, బగమంతుడి మీన ఒట్టు. మీకంటె మాకెక్కువోవురండీ! యీసారి మరీ గొంతు మీనకొచ్చి చెయ్యి జారిపోయిందండీ!"....

ఇదంతా విన్నాక పువ్వును గురించి యిందాక నాకొచ్చిన ఆలోచనలు మారసాగాయి. అందమైన పువ్వును అనవసరంగా కోసి అన్యాయం చేశాననిగాదు ఆయన కోపం! అసలు అలాంటి పువ్వు తన చేతిలో గాక, నా బోటివాడి చేతికెలా వచ్చిందాని!

మూలం : నరేంద్ర శర్మ

హిందీ నుండి: డా. సుందరరావు

కథానిక

చెదిరిన పూలు*

'వసంత'

''ఇదే మా ఆఫీసర్‌గారి ఇల్లు'' అన్నాడు సురేష్ గేటువైపు దారితీస్తూ.

కౌసల్య తలఎత్తి చూసింది పెద్ద బంగళా. తన భర్త పనిచేస్తున్న కంపెనీ ఆఫీసర్‌గారికి తగినట్టుగా అన్ని హంగులూ వున్నాయి అనుకుంది.

''నేను ఎందుకు బాబూ, నేను ఇక్కడే వుంటాను. ఆ టెలిగ్రామ్ ఇచ్చేసి రావడమే కదా. ఎంతసేపు. మీరు వెళ్ళేసి రండి'' అంది కౌసల్య.

''ఛీ! అలా ఏం బావుంటుంది. నువ్వూ కూడా రా. పరిచయం చేస్తాను. అందులో ఆయన మనిద్దర్నీ టీకి పిలిచాడు కూడాను. రా, వెళ్ళి ఐదు నిమిషాలు కూర్చుని వచ్చేద్దాం'' అన్నాడు సురేష్ బంగళాలోకి దారితీస్తూ. కౌసల్య జంకుతూ సురేష్ వెనకే నడిచింది.

సురేష్ కాలింగ్ బెల్లు నొక్కాడు.

ఒక నిమిషం గడిచింది. ఎవరో మెట్లు దిగుతున్న చప్పుడు అయింది. ఇంతలో తలుపులు తెరుచుకున్నాయి. ఎదురుగా ఆఫీసర్.

''గుడ్ ఈవినింగ్ సార్'' అన్నాడు సురేష్.

''హల్లో! కమిన్. అహో! ఓ వెల్‌కమ్. రండి రండి'' అన్నారు ఆఫీసర్‌గారు సాదరంగా.

''ఈయనే మా ఆఫీసర్‌గారు. నా మిసెస్ కౌసల్య సార్'' అంటూ తన భార్యను పరిచయం చేసాడు.

కౌసల్య చేతులు జోడించింది. ఆయన ప్రతి నమస్కారం చేస్తూ "రండి లోపల కూచుందాం" అంటూ డ్రాయింగ్ రూమ్‌లోకి దారి తీసాడు.

ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది. ఆఫీసర్‌గారి పెళ్ళాం పిల్లలు ఏమయ్యారా అని ఆలోచిస్తున్నాడు సురేష్.

అతని ఆలోచనలు పసిగట్టిన వాడిలా ''మా వాళ్ళు ఇవాళ పొద్దున వూరెళ్ళారోయ్. మా మామ గారికి వంట్లో బావోలేదని ఫోను వచ్చింది. అందుకే నేను ఇవాళ సెలవు పెట్టాను. ఏమిటి ఆఫీసు విశేషాలు?'' అని ప్రశ్నించారు ఆఫీసరు గారు.

"మధ్యాహ్నం మీ పేరున ఒక టెలిగ్రామ్ వచ్చింది సార్. పెర్సనల్ మేటర్ ఏమోనని పట్టుకు వచ్చాను. ఇదుగో సార్! టెలిగ్రామ్'' అంటూ సురేష్ టెలిగ్రామ్ జేబులోంచి తీసి ఇచ్చాడు.

ఆయన అందుకుని చింపి చూసాడు. ఓ! ఐ సీ! అన్నాడు.

'వాట్ సార్?' అన్నాడు సురేష్ ఖంగారుగా. కొంపతీసి వాళ్ళ మామ గారు పోలేదు కదా అనుకున్నాడు.

''మన కాంట్రాక్టర్ గుర్నాధం ఫైలు అప్టుడేట్‌గా వుందా?" అన్నారు ఆఫీసర్‌గారు.

"ఆ, వుంది సార్. నిన్ననే రడీ చేసేసాను. మీరు సంతకం పెట్టడమే తరువాయి'' అన్నాడు సురేష్.

''రేపు పొద్దునే ఫ్లయిట్‌లో దిగుతాట్ట. 'సరాసరి ఇక్కడికే వచ్చేస్తాను. కాయితాలు రడీ చేసి వుంచండి. పని ముగించుకుని నెక్స్ట్ ఫ్లయిట్‌లో వెళ్ళిపోతాను' అంటూ టెలిగ్రామ్ ఇచ్చాడు. ఇప్పుడేం చెయ్యడం?'' అంటూ ఆయన ఆలోచనలో పడ్డాడు.

రెండు సార్లు అటూ ఇటూ పచార్లు

---

* జూన్ నెలలో జరిగిన కథానికా పఠనంలో చదివినది.

చేసాడు. చేతి గడియారంకేసి చూసుకున్నాడు.

సురేష్, కౌసల్య ఆయనకేసే చూస్తున్నారు ఏమి చెబుతారా అని. "సురేష్ ఆఫీసుకు వెళ్ళి ఆ ఫైలు పట్టుకు రాగలవా? కారులో వెళ్ళొద్దువు గాని. డ్రైవర్‌ను పంపిస్తాను. పది నిముషాల్లో వెళ్ళి వచ్చెద్దువు గాని. ప్లీజ్" అన్న ఆఫీసర్ గారి మాటలకి సురేష్, కౌసల్యలు ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు.

"అలాగే సార్. వెళ్ళొస్తాను" అని సురేష్ అనగానే ఆయన గబగబా డ్రైవర్‌ని పిలవడానికి బయటకు వెళ్ళాడు.

"కౌసల్యా, ఇక్కడే వుండు. పది నిముషాల్లో వచ్చేస్తాను. ఆయనకు ఫైలు ఇచ్చేసిన తరువాత మనం బజారుకు పోదాం" అన్నాడు సురేష్.

"నేను ఒక్కర్తెని ఇక్కడ వుండను బాబూ. నేనూ మీతో వస్తాను" అంది కౌసల్య.

భార్యను కూడా కారులో తీసుకు వెడితే, ఆఫీసర్‌గారు ఏమనుకుంటారో అని సురేష్ భయం. తను మామూలు గుమాస్తా. ఆయన కారులో వెళ్ళడమే గొప్ప. నీకు తోడు నీ పెళ్ళాం కూడానా అంటే. అసలే ఆయన పరమ స్ట్రిక్టు మనిషి.

కౌసల్య ఏదో చెప్పబోతున్నదల్లా, ఆఫీసర్ గారు రావడంతో ఆగిపోయింది.

"సురేష్, కారు రడీగా వుంది. డ్రైవర్‌కి చెప్పాను. తాళాలు దారిలో ఆగి మేనేజర్‌గారి దగ్గిర తీసుకో. ఏమ్మా, నువ్వు ఇక్కడే వుంటావా? మీ ఆయన ఇప్పుడే వచ్చేస్తాడు" అన్న ఆఫీసర్ మాటలకి ఏం జవాబు చెప్పాలో తోచలేదు కౌసల్యకి.

"అలాగే సార్. ఇక్కడే వుంటుంది" అంటూ కౌసల్యకేసి ఏం భయం లేదులే అన్నట్టు చూసి బయటకు నడిచాడు సురేష్.

ఆఫీసర్‌గారి కారులో వెళ్ళే అవకాశం వచ్చినందుకు మురిసిపోతున్నాడు సురేష్. తానూ ఎప్పటికైనా ఆఫీసర్ అయితే ఇలాగ కారులో తనూ, తన భార్య తిరగవచ్చు అనుకున్నాడు మనసులో.

ఫైలు పట్టుకొని తిరిగివస్తూ దారిలో మేనేజర్ గారింటి వద్ద ఆగి తాళాలు ఇచ్చేసి కారు ఎక్కబోతుండగా "అయ్యా, సన్నజాజి పూలు, మూర పావలా" అంటూ పూలు అమ్మే కుర్రాడు ఆశగా కారు దగ్గరకు వచ్చాడు.

కౌసల్యకి సన్నజాజి పూలు అంటే చాలా ఇష్టం అని గుర్తు వచ్చింది. గబగబా పూలు కొన్నాడు. ఈ ఆలస్యానికి డ్రైవర్ తిట్టుకున్నాడేమోనని భయం వేసింది.

ఇంతలో కారు ఆఫీసర్ గారింటికి చేరుకుంది. పూల పొట్లం పాంటు జేబులో కుక్కి చేతిలో ఫైలుతో కారు దిగి లోపలకు నడిచాడు. లోపలికి అడుగు పెట్టగానే కనపడిన దృశ్యం చూసి సురేష్‌కు ఒక్కసారి గుండె ఆగినట్టు అయింది. చేతిలోని ఫైలు జారి పడిపోయింది. డ్రాయింగ్ రూమ్ అంతా ఛిందరవందరగా వుంది.

గుమ్మానికి కడ్డంగా నేల మీద కంచు ఫ్లవర్ వేస్.

అంతటా చెదిరి పడివున్నవి దానిలోని పూలు.

ఆఫీసర్ గారు నేలమీద పడివున్నారు. తల చుట్టూ రక్తం మడుగు.

ఆ మూల సోఫాలో కౌసల్య. కళ్ళు చింత నిప్పుల్లా వున్నాయి. ఆయాసంతో రొప్పుతూ వుంది. జుట్టు అంతా రేగిపోయింది. మొహమంతా రక్కులు, చీరా, జాకెట్టు చింకి పీలికల్లా చిరిగి వున్నాయి. "మీరు వెళ్ళగా చూసి వీడు" అంటూ కౌసల్య వెక్కి వెక్కి చెబుతున్న మాటలు సురేష్‌కి అస్సలు వినిపించలేదు.

చరిత్రను సృష్టించిన పాట

('వందేమాతరం' చరిత్ర)

భారత స్వాతంత్ర్యోద్యమం ఒక స్థిర రూపం దాల్చటానికి చాన్నా [illegible] ముందే, మన జా[illegible] [illegible] జాతీయ గీతం[illegible] [illegible] మాతరం చరిత్ర ప్రసిద్ధమైన [illegible] ఆ మొదటి చరణం మన జాతీయోద్యమ దీక్షా నినాదమైంది. పరాయి పాల[illegible] లకు రణన్నినాదమై, వారికి కంపరం పుట్టించింది. వేలాది సామాన్య ప్రజలు ఆ నినాదాన్ని ఉచ్ఛరిస్తూ బ్రిటిష్ పాలకుల దౌర్జన్య కాండ నెదుర్కొన్నారు. ఎంతో మంది దేశ భక్తులు ఆ మంత్రాన్ని పఠిస్తూ ఉరికంబాలను కౌగలించుకున్నారు.

సుప్రసిద్ధ వంగ పత్రికా రచయిత, నవలాకారుడు అయిన బంకిమ్ చంద్ర చటోపాధ్యాయ గత శతాబ్ది చివరి పాదంలో తన పత్రిక "బంగదర్శన్" కోసం యాదాలాపంగా ఈ గీతం రాశారు. కాని, ఏ కారణం వల్లనో అది కొంతకాలంపాటు ప్రచురణ కాకుండా అలానే వుండిపోయింది. చివరకు ఆయన తన సుప్రసిద్ధమైన "ఆనంద మఠం" నవలలో దాన్ని పొందుపరచారు. దౌర్జన్య పరులయిన ఆనాటి ముస్లిం పాలకులపై ప్రజల తిరుగుబాటు సన్నివేశంలో, "శక్తి గేయంగా యిది [illegible] కొంది. "20 ఏళ్ళ త[illegible] వంగ దేశాన్ని వెర్రెత్తిస్తుంది, ఊపేస్తుం దండి" అన్నారట ఆయన కొందరు మిత్రులతో. దాదాపు మూడు దశాబ్దాల తరువాత, బ్రిటిష్ పాలకులు వంగ దేశాన్ని విభజించ బూనుకొన్నప్పుడు, ఆయన జోస్యం అక్షరాలా నిజమైంది. బ్రిటిష్ పాలకులపై తిరుగబడిన వంగ ప్రజల స్వేచ్ఛా గీతమైంది అది.

1896 లో జరిగిన ఒక కాంగ్రెస్ సమావేశంలో విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ మొదటిసారి వందేమాతరం గీతాలాపన చేశాడు. 1905 లో బెనారస్‌లో జరిగిన కాంగ్రెస్ మహాసభలోనూ, 1918 లో జరిగిన ఢిల్లీ కాంగ్రెస్ మహాసభలోనూ, రవీంద్రుని మేనగోడలు సరళాదేవి ఈ గీతాన్ని పాడారు. 1906 లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో బాలికలు దీన్ని బృందగానంగా ఆలపించారు. ప్రసిద్ధ గాయకుడు శ్రీ దిలీప్ రాయ్ ఈ గీతానికి ఒక బాణీ కూర్చి, గ్రామ్‌ఫోన్ రికార్డు యిచ్చారు. వందేమాతరం గీతాన్ని దేశమంతా పాడుకొనేందుకు వీలుగా, దానికి ప్రామాణికమైన స్వరకల్పన చేయాలని మొట్టమొదట సూచించిన వారు మహాత్మా గాంధీ.

1930 నాటికి జాతీయవాదుల చిన్న, పెద్ద సమావేశాలన్నిటిలోనూ వందేమాతరం గీతాలాపన సర్వ సామాన్యమైంది.

ఉత్తరోత్తరా ద్విజాతి సిద్ధాంత ప్రతిపాదనకుడైన మొహమ్మద్ అలీ జిన్నా, ఆయన అనుచరులూ 1937 లో, వందేమాతరం గీతం గత చరిత్రను తవ్వితీసి, జాతీయవాదుల సమావేశాల్లో దాన్ని పాడరాదని అభ్యంతరం లేవదీశారు. కాని జాతీయవాద ముస్లిం నాయకులైన మొహ్మాద్ అలి (అలీ సోదరుల్లో ఒకరు), మౌలానా అబుల్ కలాం ఆజాద్ వంటి వారు జిన్నా అనుచరుల

పాదనలను గట్టిగా ప్రతిఘటించారు.

1937 లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభ వందేమాతరం గీతాన్ని జాతీయ గీతంగా నిర్ణయిస్తూ, ముస్లింల మత భావాలను గాయపరచే విధంగా వున్న కొన్ని చరణాలను దానిలోనుంచి మినహాయించింది.

బ్రిటిష్ పాలకులు 1905 లో ఈ గీతాన్ని బహిరంగ సమావేశాల్లో పాడరాదని నిషేధించారు. కాని ఆ సంవత్సరం ఆగస్టు 7 న కలకత్తా టౌన్‌హాల్‌లో, వంగదేశ విభజనను నిరసించేందుకు జరిగిన సభలో వేలాది మంది హిందూ, ముస్లిం యువకులు, "వందేమాతరం" అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. బారిసాల్‌లో పది వేల మంది హిందువులు, ముస్లింలు ఈ గీతాన్ని ఆలపిస్తూ ఒక ప్రదర్శన జరిపారు. 1906లో జాతీయోద్యమం వలంటీర్లు ఈ గీతం ఆలపిస్తూ, కలకత్తా నగరవీధుల్లో తిరిగి ఉద్యమ నిధి పోగు చేస్తుండేవారు. రవీంద్రనాథ్ టాగూరు కూడా తరచు వీరిలో వుండేవారు.

1906 లో కలకత్తా కాంగ్రెస్ మహాసభలో అధ్యక్షులు దాదాభాయ్ నౌరోజీ నాగరి లిపిలో "వందేమాతరం" అని రాసిన త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

బ్రిటిష్ పాలకులు విభజించి పాలించే తమ సాంప్రదాయక నీతి ననుసరించి వందేమాతరం గీతం అచ్చంగా మతతత్వపూరితమంటూ భారత దేశంలోనూ, బ్రిటన్

నూతన తమిళ కవిత

* ప్రకృతి *

నోటీసులు అంటించరాదని
వ్రాసిన ప్రహరీ గోడ మీద
వేప కొమ్మ నీడ
నోటీసులా కనిపిస్తోంది—

జయరామన్

* మట్టి - మంత్రి *

రాముని పాదం తగలగా
రాళ్ళన్నీ విరుల్లైనవట
ఇందులో ఏముంది వింత?
మా మంత్రిగారి పాదం
పడక మునుపే
మట్టిక ఏదేదో జరిగింది.

—జ్ఞానకూత్తన్

* అనాచారం *

భృంగంతో సంభోగించి
స్నానం చెయ్యకుండా
ఈశ్వరుని బుజమెక్కుతుంది
సాయంకాలపు పువ్వు.

—నీలమణి

* లక్ష్యం *

ప్రథమటు
రొమాంటిజం
నాచురలిజం
రియాలిజం
తర్వాత
ఇంప్రెషనిజం

నా భార్యకు
టొమాటో రసం
ఆ తర్వాత
సింబాలిజం
క్యూబిజం

స్ర్రియలిజం
తర్వాత
మళ్లీ రియలిజం
ఆ తర్వాత?
చెప్పండి
ఎడ్మండ్ విల్సన్?

సుందర రామస్వామి

లోనూ కూడా పత్రికల్లో పెద్ద రగడ లేవదీశారు. కాని, ఉదారవాదులైన కొందరు బ్రిటిష్ మేధావులు, ఈ వాదాన్ని ఖండిస్తూ "ఇది హిందూ మతంలోని ఒకానొక దేవతను, మాతృ దేశానికి ప్రతీకగా భావించి చేసిన స్తోత్రం తప్పవేరేమీ కాదు. దేశాన్ని తల్లిగా భావించి ఆరాధించటంలో అభ్యంతరం చెప్పవలసిందేమీ లేదు" అంటూ హెన్రీ కాటన్, గ్రీర్సన్, ఆండర్సన్ అనే ముగ్గురు బ్రిటిష్ పండితులు (వీరు ముగ్గురూ భారత దేశంలో బ్రిటిష్ ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేసినవారే) 1906లో లండన్ టైమ్స్‌లో రాశారు. ఆ పత్రిక ఈ గీతం ఆంగ్లానువాదాన్ని కూడా [illegible]ంచింది. ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా (బ్రిటిష్ విజ్ఞాన సర్వస్వ గ్రంధం) 11వ ముద్రణలో ఈ గీతం ఆంగ్లానువాదాన్నీ, సమగ్ర చరిత్రనూ ప్రచురించారు. ఆ రోజుల్లో దక్షిణాఫ్రికాలో వున్న గాంధీజీ, వందేమాతరం గీతం అత్యంత ఉదాత్తభావాలను వ్యక్తం చేస్తూ వుందనీ, అది భారత జాతీయ గీతమైందనీ, యితర దేశాల జాతీయ గీతాల్లో యితర జాతులను కించపరచే అంశాలు ఏవో ఒకటి వుండగా ఈ గీతంలో అలాంటిదేదీ మచ్చుకైనా లేదని 1906లో "ఇండియన్ ఒపీనియన్" అన్న పత్రికలో రాశారు.

పూర్వాశ్రమంలో విప్లవకారుడైన అరవింద ఘోష్ ఈ గీతాన్ని యింగ్లీషులోకి (వచనంగాను, గేయంగానూ కూడా) అనువదించారు. హరినాధ్ దే అనే సుప్రసిద్ధ భాషావేత్త ఒకాయన కూడా ఈ గీతాన్ని ఆంగ్లంలోకి అనువదించారు.

1906లో అరవిందులు, బిపిన్ పాల్‌తో కలిసి "వందేమాతరం" అనే పేరిట ఒక పత్రిక ప్రారంభించారు కాని బ్రిటిష్ ప్రభుత్వం దాన్ని వెంటనే నిషేధించింది. సుప్రసిద్ధ విప్లవకారిణి మదాం కామా అదే పేరుతో స్విజర్లాండ్ నుంచి కొంత కాలం పాటు ఒక విప్లవ పత్రికను నడిపారు. పంజాబ్ కేసరి లాలా లజపత్ రాయ్ కూడా వందేమాతరం అనే పేరిట ఒక పత్రికను నడిపారు. అది కూడా బ్రిటిష్ పాలకుల ఆగ్రహానికి బలైంది. దక్షిణాఫ్రికాలోని భారత జాతీయవాదులు 1911 లో వందేమాతరం లీగ్ అనే ఒక సంస్థను స్థాపించారు.

1907 లో స్టట్‌గార్టులో జరిగిన రెండవ ఇంటర్నేషనల్ 7వ మహాసభలో మదాం కామా దేవనాగరి లిపిలో 'వందేమాతరం' అన్న నినాదం రాసిన భారత జాతీయ త్రివర్ణ పతాకను లెనిన్, లునచార్స్కీ, రోజా లగ్జెంబర్గ్ మొదలైన అంతర్జాతీయ విప్లవకారుల సమక్షంలో ఆవిష్కరించారు.

పూర్వపు నిజాం సంస్థానంలో కూడా 1930 దశకం చివరలో వందేమాతరం గీతాన్ని పురస్కరించుకొని ఒక పెద్ద ఉద్యమం వెల్లివిరిసింది. ఉస్మానియా విశ్వవిద్యాలయ వసతి గృహాల్లో ఈ గీతాన్ని పాడరాదని అప్పటి ప్రభుత్వం జారీచేసిన నిరంకుశ ఉత్తర్వును నిరసిస్తూ, సంస్థానమంతటా వేలాది విద్యార్థులు బ్రహ్మాండమైన సమ్మె పోరాటం నిర్వహించారు. తెలంగాణా ప్రాంతంలోని కాంగ్రెస్, కమ్యూనిస్టు ఉద్యమాల్లో ఈనాడు పాత తరానికి చెందిన వారిలో ఎక్కువమంది ఈ విద్యార్థి ఉద్యమ ప్రభావంతో రాజకీయరంగంలోనికి వచ్చిన వారే. ఆంధ్రలో విజయనగరంలో 'వందేమాతరం' అన్న పేరుతో ఒక వారపత్రిక 1940-45 ప్రాంతంలో వచ్చేది.

వందేమాతరం గీతం చరిత్రాత్మకమైన గీతమేకాదు, చరిత్రను సృష్టించిన గీతం కూడా.

(అను బంధోపాధ్యాయ వ్యాసం ఆధారంగా).

కథానిక "అద్దం"

మల్లాది వెంకట కృష్ణమూర్తి

"మీరెక్కడ పనిచేస్తున్నారు?" అడిగా డాయన.

"స్టేట్ బేంక్‌లో" చెప్పాడా యువకుడు.

"మీ వయసు?"

"ఇరవై నాలుగు."

"జీతం?"

అతను క్లర్క్ స్కేల్ చెప్పాడు బేసిక్, డి.ఏ., హెచ్.ఆర్.ఏ. వగైరా వివరాలతో.

"మా బ్యూరో గురించి వివరంగా తెలుసా?"

తల అడ్డంగా వూపాడా యువకుడు.

"ఆంధ్ర దేశంలో పెళ్ళికావల్సిన యువతీ యువకుల చిరునామా లన్నీ మావద్ద చాలా వరకు వున్నాయి. కొన్ని వేల చిరునామాలు. క్వాలిఫికేషన్స్ బట్టి, అంటే వుద్యోగం, జీతం, వయసు, నివసించే ప్రాంతం, కులం, గోత్రం, బరువు, ఎత్తు, రంగు, కుటుంబ వివరాలు, కట్నం—ఇలా అనేక వివరాలు గల ఇండెక్స్ కార్డ్స్‌తో కొన్ని సెట్స్ తయారు చేసాం. 'ఫలానా రకం పెళ్ళి కూతురు లేదా పెళ్ళికొడుకు' కావాలని అడిగితే, అయిదారు నిముషాల్లో అలాంటి అర్హత లున్నవారి చిరునామా ఇవ్వగలం. నూటికి తొంభై పాళ్ళు—మేం సూచించే సంబంధం కుదురుతుంది తప్పకుండా. ఆంధ్ర దేశంలోని పెళ్ళికొడుకులని, పెళ్ళికూతుళ్ళని కలిపేందుకు ఈ బ్యూరో నడుపుతున్నాం. పెళ్ళి కావల్సిన వారి సదుపాయం కోసం ఇది స్థాపించబడ్డది కాని, బ్యూరోకి లాభాలు సంపాదించి పెట్టాలని కాదు. రిజిస్ట్రేషన్ ఫీజ్ క్రింద కేవలం రెండు రూపాయలు తీసుకుంటాం. మేం ఇచ్చే అప్లికేషన్‌లోని వివరాలన్నీ నింపి ఇస్తే చాలు."

"ఈ సంగతి వినే మీ దగ్గరికి వచ్చాను."

"మీరు మీ పేరు మా బ్యూరో పెళ్ళికొడుకుల జాబితాలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనే ఉద్దేశంతో వచ్చారా?"

"కాదు. పెళ్ళికూతురు చిరునామా తీసుకోడానికి వచ్చాను. త్వరలో పెళ్ళిచేసుకోవాలనే నిర్ణయంతో మీ బ్యూరోకి వచ్చాను."

"మా [illegible] ంగా మా దగ్గర వున్న రెండు జాబితాలు [illegible] 'వధువు, వరుడు' జాబితాలు చూసి, మేమే కుదురుస్తూంటాం సంబంధాలు. పెళ్ళికూతురు ఎలా వుండాలో వివరంగా చెప్పండి."

"అంటే?"

మృదువుగా నవ్వాడా వృద్ధుడు.

"ఆల్ రైట్. నేనడిగే ప్రశ్నలకి సమాధానాలు ఇవ్వండి చాలు. మీక్కావల్సిన పెళ్ళికూతురిని నేనే మీకు ఎన్నిక చేస్తాను. సరేనా?"

"అడగండి."

"అలా కూర్చోండయితే. పెళ్ళికూతురు వయసు ఎంతలో వుండాలి?"

ఆ యువకుడు ఓసారి బ్యూరో ఆఫీస్ గదిలోని ఇండెక్స్ కార్డ్స్ కట్టల వంక చూశాడు. వేల కొద్దీ కార్డులున్నాయి. అందులోంచి ఓకార్డు తీస్తాడనుకుని బహుశ, కాసేపాగి.

"పదహారు" చెప్పాడు.

జవాబులు పెన్సిల్‌తో నోట్ చేసుకుంటూ అడగసాగాడా వృద్ధుడు.

"చదువు?"

"ఎస్సెస్సెల్సీ లేదా దానికి సరయిన చదువు."

''పెళ్ళయాక చదువుకో వచ్చా?''

''ఊహు''

''ఉద్యోగం?''

''ఊహు''

''కులం''

''బ్రాహ్మలు''

''శాఖ''

''వైదీకులు''

''రంగు?''

''ఎరుపు. లేదా తెలుపు. లేదా పసుపు. నలుపు మాత్రం కాదు.''

''అత్త మామలుండాలా, వద్దా?''

''ఉండాలి.''

''మామ గారి జీతం 500? 750? 1000?''

''నెలకి 1000''

''మరదళ్ళు?''

''ఒకరిద్దరున్నా పర్వాలేదు.''

''ఆస్తి? మామ గారికి పది వేలుండాలా? ఏభై వేల ఆస్తి వుండాలా? లక్షా?''

''లక్షకి పైన ఎంతయినా పర్వాలేదు. ఎప్పుడైనా పండగలకి పిలిచి, మంచి బట్టలు పెట్టే స్తోమత, పురుడు. పుణ్యాలు చేయించే ఆర్థిక బలం అవసరం.''

''ఏ ప్రాంతం వాళ్ళు?''

''విజయవాడ, గుంటూరు, తెనాలి....''

''కట్నంఇచ్చే ఆదర్శం వున్న వాళ్ళా?, అసలు కట్నమే ఇవ్వకూడదనుకొనేవాళ్ళా?''

''కట్నం ముఖ్యం''

''ఎంత? 5000? 10,000? 15,000?''

''పదిహేనూ ఇరవై మధ్య.''

''తగ్గితే ఆ మేరకు స్కూటర్ లాంటివి కొనివ్వచ్చా?''

''దానికి అభ్యంతరం లేదు.''

''కొడుకు ఉండాలా? అంటే బావమరదులు.''

అక్షరాంజలి!

కె. రాజేశ్వరరావు

ముద్రరాక్షసుడవన్న
ముద్దు పేరు నీకిస్తూ
ఎందరో మేధావులు నీ
ఘనతను కీర్తించినారు
అక్షరాల కూర్పరీ!
బహు చక్కని నేర్పరీ!!
నీకన్నా కవిగాడి
లోకంలో ఎవడయ్యా?
మహాకవులు సైతం నీ
మహిమకు
తలవంచుతారు
రక్షక భటువర్గాలను
భక్షకులను చెయ్యగలవు
భూతల స్వర్గం సైతం
భూతాలకు నిలయంగా
నీతులు చెప్పే నేతల
పీతలుగా మలచగలవు
అఘనాతన శబ్దసృష్టి
కధిపతివిక నీవేగా!
కాకుంటే ప్రూఫ్ రీడర్
కసిగా నీ కవనానికి
కలం పోట్లు పొడుస్తాడు
(అతగాడు ఒకోసారి
నీ ఘనతను
మించవచ్చు!)
అక్షరాల కూర్పరీ!
బహు చక్కని నేర్పరీ!!
నమ్మలేని అబద్ధాన్ని
నాజూగ్గా కూర్చలేక
అక్షరాలు మార్చలేని
తప్పు పట్టలేను నిన్ను!
'స్లిప్పు'లా టీజీ తాన
జీతాల 'సెటిగు యాలు'
చిన్నదిగా వుండటయూ
ఖిన్నుడవై పోకయ్యా!
కోర్కెల 'కంపోజు'న ప్ర-
త్యక్షరమూ 'రాంగు
ఫాంటు'
వస్తులతో నిండు
(బతుకు
'హాఫ్ బాడీ'లా వుందని
'వాంటింగు'ల 'ఓ.టీ.'
లకు
వాపోయే నా నేస్తం!
అవసరాలు తీరేందుకు
అలవెన్సుల 'సైడుస్పేసు'
అడిగినంత మాత్రానికి
అంగచేతికి అందబోదు
తెగబడి నిలబడి పోరే
తెగువను చూపకపోతే
నీ జీవిత కావ్యానికి
కంపోజిక పూర్తి కాదు!

''కొడుకులు లేనివాళ్ళు అయితే బెటర్''

''అమ్మాయి మోడ్రన్‌గా వుండాలా? లేక తులసి పూజలు చేసుకొనే విధంగా వుండాలా?''

''పూజలు చేస్తూనే, మోడ్రన్‌గా వుండాలి''

''కుటుంబ నియంత్రణం అమలు జరిపే ఆలోచన వుంటే, ఆపరేషన్ ఆమే చేయించుకోవాలా లేక మీరా?''

''ఆ అమ్మాయే.''

''... ....''

''ఇంకా అడగండి''

''చాలా టిపికల్ కేస్ ఇది. మా దగ్గర ఓ ఆల్బం వుంది. అందులో ఇలాంటి అమ్మాయి వుందేమో చూస్తానుండండి'' అని టేబిల్ మీద ఆల్బం తిప్పిచూసి నిట్టూర్చాడాయన.

''చూడండి'' అందించాడు ఆల్బం.

ఆ ఆల్బంలో పేజీలు ఒకటొకటిగా తిప్ప సాగాడు. అనేక మంది కన్నె పిల్లల ఫోటోలు.

ఆల్బం ఆఖరి పేజీలో ఓ అద్దం వుంది.

ఆ వృద్ధుడు గలగలా నవ్వి అన్నాడు యువకుడితో

''మీరు కోరుకొన్నలాంటి అమ్మాయయితే లేదు గాని, అలాంటి వరుడున్నాడు ఆ పేజీలో.''

''అద్దం వుంది ఈ పేజీలో?'' ఆశ్చర్యంగా అన్నాడు ఆ యువకుడు.

''మీరు చెప్పిన అర్హతలున్న అమ్మాయిని కోరుకునే వరుడికి తప్పకుండా అలాంటి అమ్మాయిని చేసుకునే అర్హత ఉండాలని వప్పుకుంటారా?'' అడిగాడా వృద్ధుడు.

''ఉండాలి''

''అలాంటి వరుడి బొమ్మ ఇప్పుడా పేజీలో వుందా? ఉంటే చూసి చెప్పండి.''

ఆల్బంలో, ఆఖరు పేజీలోని అద్దంలోని తన ప్రతిబింబం వెక్కిరించినట్లుగా అనిపించిందతనికి.

మళ్ళీ గలగలా నవ్వాడా వృద్ధుడు.

తలకంటే టోపీకి ఎక్కువ వెల కడితే

(ఒక సోవియట్ జానపద కథ)

ఓ భార్యా భర్తల మధ్య వాగ్వివాదం చెలరేగింది. ఉగ్రుడై పోయిన భర్త కొరడాతో భార్యకో పాఠం నేర్పాలనుకొని చేయి పైకెత్తాడు.

''ఏటు వెయ్యి తెలుస్తుంది! నేను దిక్కూ మొక్కూ లేని అనాధననుకోకు?'' అంది ఆమె.

''అబ్బో'' భర్త అన్నాడు. భార్య ధైర్యంగా ఎదురు జవాబిచ్చినందుకు ఆశ్చర్యపోతూ, చచ్చిన నీ బంధువులు తిరిగి బ్రతికి వచ్చినట్లుగా నేనెక్కడా విన్నట్లు నాకు జ్ఞాపకం రావటం లేదే! నీకు సాయం ఎవరొస్తారనుకుంటున్నావే?''

''సోవియట్ అధికారుల్తో చెబుతాను!''

ఆ రోజు సాయంకాలం పొద్దుపోతుండగా తలకు టోపీ ధరించిన ఆ మనిషి రచ్చబండ మీద ఫిర్యాదు చేశాడు :

''చాలా విషయల్లో నేను సోవియట్ ప్రభుత్వంతో ఏకీభవిస్తాను. గౌరవనీయులైన పెద్దలారా, కానీ అది స్త్రీలకు సమాన హక్కులిచ్చిందనే విషయాన్ని అంగీకరించడానికి నా మనసొప్పడం లేదు. ఈ రోజు భార్య గౌరవం కావాలంటుంది, రేపు ప్రేమ కావాలంటుంది, ఆ మరుసటి రోజు ''నీవు నన్ను నీ చేతుల్లో కెత్తుకొని తిరుగు'' అంటుంది. ఆ తర్వాతిదంతా మీకు తెలిసిరాక ముందే మీ మీద స్వారీ చేస్తుంది. సోదరులారా, యిదంతా భరించడం నా వల్ల కాదు!''

అంతే. ఆ మనిషి ఓ పెద్ద కొండ శిఖరమెక్కి ఓ లోయలోకి దూకేశాడని వాళ్లు చెబుతుంటారు. అప్పుడే ఆ కొండల్లో ఓ సామెత పుట్టింది. ''తలకంటే టోపీకి ఎక్కువ వెల కడితే [illegible]'' అని.

అందరూ సలీమ్‌లు కారు

సొద్దుం రామ్మోహన్

(ఒక తెలుగు ఫిల్ము సమీక్ష)

తెలుగు సినిమాలలో వర్గ విభేదాలను పరిష్కరించే తీరు చూస్తే నవ్వూ వస్తుంది, కోపమూ వస్తుంది. కేవలం మనుషుల మంచితనాలు, హృదయ పరివర్తనలు, భూస్వామి కూతురుని పాలేరు, లేక భూస్వామి కొడుకు పాలేరు కూతురును పెళ్ళి చేసుకోవడం వల్ల వర్గ విభేదాలు పరిష్కారం కావు. వర్గాలున్నన్నాళ్ళూ వర్గ విభేదాలు వుండడం సహజం. కాబట్టి వర్గ విభేదాలను తొలగించాలంటే వర్గాలు లేని సమాజాన్ని స్థాపించడం తప్పనిసరి.

ఈనాడు వస్తున్న సినిమా లన్నీ వర్గ విభేదాలను వక్రీకరించేవే. ఇందుకు భిన్నంగా ఇటీవల ఒక సినిమా వచ్చింది. దాని పేరు ''చిలకమ్మ చెప్పింది''.

'మంచి' 'చెడ్డ' అన్న పదాలను సాపేక్షంగా చూడాలి. ఇదొక మంచి సినిమా అంటే దోషరహితమైనదని, సర్వోత్కృష్టమైనదని కానేకాదు. ఈనాడు వస్తున్న సగటు సినిమాలతో పోలిస్తే దాన్ని మంచి సినిమాగా జమకట్టవచ్చు.

"చిలకమ్మ చెప్పింది'' కథ టూకీగా ఇది:

పాలకొల్లు దగ్గర ఒక చిన్న పల్లెలో ఒక వృద్ధ వితంతువు వుంటుంది. ఆమెకు ఇద్దరు కూతుళ్ళు. పెద్ద కూతురు వయసు దాదాపు పదిహేడు, పద్దెనిమిది. ఆ అమ్మాయికి నాగరికత అంటే ఏమిటో తెలుసు కానీ ఆ నాగరికతను అనుభవించేదానికి దరిద్రం అడ్డు వస్తూంటుంది.

ఆ అమ్మాయి (సీతాలు) ప్రాణానికి సబ్బు ముక్కతో స్నానం చేయడమే ఒక గొప్ప. ఇలా ఆ ఇంటిల్లపాదీ దరిద్రంతో కుస్తీ పడుతుండగా వాళ్ళ బంధు వొకడు వచ్చి, అమ్మాయిని పస్తులతో ఎందుకు చంపుతావు పట్నంలో కాస్త వున్నవాళ్ళ ఇంట్లో పని మనిషిగా పెట్టరాదా అమ్మా! అంటాడు సీతాలు తల్లితో. ఆమె విధిలేక కనీసం కూతురైనా కడుపు నిండా తిండి తింటుందన్న ఆశతో అందుకు అంగీకరిస్తుంది.

సీతాలు పాలకొల్లులో లేడీ డాన్సు టీచర్ ఇంట్లో పని చేస్తూంటుంది. ఆ టీచర్ అవివాహిత. ఆమెకో తమ్ముడుంటాడు. ఆ ఇంట్లోనే కాశీపతి అనే చెవిటివాడొకడు పని పాటలు చేస్తుంటాడు. ఈ చెవిటివాడు (పేరు సీతాపతి) క్రమేణా సీతాలును గాఢంగా ఆరాధించడం ప్రారంభిస్తాడు. డాన్సు టీచర్ తమ్ముడు (పేరు మధు) ఆమెను కామించడం మొదలెడతాడు. సీతాలు అమాయకత్వంతో ఆ ఆరాధనను తిరస్కరించి, మధు కామానికి సమిధ అవుతుంది. ఒక రోజున వారిద్దరూ యవ్వనం పొంగును ఆపలేక హద్దుమీరి కామ ప్రవాహంలో కొట్టుకుపోతారు. ఫలితంగా ఆమెకు కడుపవుతుంది. ఆ ఇంట్లోనే సీతాలుకు కడుపు చేసిన యువకుని స్నేహితుడొకడు, రవి అనేవాడు భోజనం చేస్తుంటాడు. హోటల్ కూడు పడక రవి తన స్నేహితునింట్లో భోంచేస్తుంటాడు. సీతాలు కడుపుకు కారణం రవే అంటాడు డ్యాన్సు టీచర్ తమ్ముడు. డ్యాన్సు టీచర్ కూడా తమ్ముని మాటలు నమ్మి తమ్ముడు నిజంగా నిర్దోషే అనుకుంటుంది. కథ కడుపుదాకా వచ్చేసరికి డాన్సు టీచర్ సీతాలును ఇంట్లోంచి వెళ్ళగొడుతుంది. అప్పుడు రవి (అతడేదో

వుద్యోగం చేస్తుంటాడు) సీతాలుకు ప్రత్యేకంగా ఒక చిన్న పాక నిర్మించి, అందులో పెట్టి ఆమెకు తోడుగా చెవిటివాణ్ని అక్కడే వుండమంటాడు కొన్నాళ్ళకు సీతాలు ప్రసవిస్తుంది. ఈలోగా రవి నయానా, భయానా పరిస్థితులను పరిపక్వం చేసి, ఆ అమ్మాయికి కడుపు చేయించిన వానితో తన తప్పు ఒప్పుకునేలా చేస్తాడు. తప్పు ఒప్పుకోవడమే కాక, ఆ అమ్మాయిని భార్యగా స్వీకరించడానికి కూడా అంగీకరిస్తాడు. తీరా ఆ యువకుడు అంగీకరించి ఆమెను ఇంటికి తీసుకురావడానికి సకలవిధ మర్యాదలతో వెళ్ళగా, ఆమె ఇతని ఇంటికి రాడానికి తిరస్కరిస్తుంది.

ఆ అమ్మాయి అలా తిరస్కరించడానికి ప్రధాన కారణం — ఇన్నాళ్ళలో తనకు కేవలం తోడుగా వుంటున్న చెవిటివాడు, తనను గాఢంగా ప్రేమిస్తున్నాడని, తనకు పుట్టిన బిడ్డకు తండ్రినని చెప్పుకోడానికి కూడా సిద్ధపడిన సంస్కారం అతనిదని, తనకు కడుపు చేసిన మధ్యతరగతికి చెందిన మధు అనే యువకుడు తనను ఎప్పుడూ ప్రేమించలేదని, కేవలం కామానికి వాడుకున్నాడని, ఇప్పుడేదో వత్తిడికి తట్టుకోలేక తనను ఏలుకోడానికి సిద్ధపడ్డాడని గ్రహిస్తుంది. గ్రహించి తనను మౌనంగా ఆరాధిస్తున్న, ప్రాణపదంగా ప్రేమిస్తున్న చెవిటివాని దగ్గరే వుంటానని, తెగేసి చెప్తుంది. మధ్యతరగతి యువకుడు అహం దెబ్బతిని పారిపోతాడు. అదీ కథ.

పోతే ఇందులోని మంచి ఏమిటంటే, సీతాలు, సీతాలును గాఢంగా ప్రేమించిన చెవిటివాడు ఒకే వర్గానికి చెందినవారు. పేద శ్రామికులు. సాధారణంగా వీళ్ళది నిష్కల్మష హృదయాలే. మధ్యతరగతి జనాలెవరూ వీళ్ళకూ పోలికే లేదు. మధ్యతరగతి

ఆకాశనాదం

స్వామి

ఈ దేశం మీదుంచి
ఆకాశాన్ని చూస్తూంటే
ఈ విసురు ముసురు
ఇప్పట్లో వదిలేలా లేదు.
కష్టజీవుల చెమ్మట నీళ్ళూ
నికృష్టజీవుల కన్నీళ్ళూ
ప్రపంచ ప్రచండ భానుడి
వేడికి ఎండి, ఆవిరయి
ఈ దేశానికి ముసురు పట్టినట్టుంది!
ఎడతెరిపిలేని కన్నీటి వాన!
కష్టాల వడగళ్ళూ
కరువుల పిడుగులూ
చెవులు చిల్లులుపడే
యీ చప్పుడులో
యింకేమి వినిపించడం లేదు.
కానీ, ఎక్కడో దూరాన,
ఆశల శిఖరాగ్రంపై కాబోలు,
ఎవరో
నాదం శ్రుతికూర్చుతున్నట్టుంది!
పట్టు విడవని
ఈ కుండపోత వాన హోరులో
అక్కడి విపంచి
నా అంతరంగానికి
వినిపిస్తూనే వుంది!
రాబోయే కాలం
నా మనోనేత్రానికి
కనిపిస్తూనే వుంది!
(బరంపురం వికాసం సౌజన్యంతో)

మనుషులంటే, సాధారణంగా వాళ్ళలో దగా, వంచన, భ్రమలు గట్రా వుంటాయి. ప్రేమతో సహా దేన్నైనా కనీ అర్థంలేకుండా ఎలా వాడుకుందామా అని ఆలోచిస్తుంటారు. ఏ ఎనిమిదవ ఎడ్వర్డ్‌నో, ఏ సలీంనో చూసి ప్రేమకు సాహసిక హోదాలు, పర్యాయ అర్థం రావనుకోవడం భ్రమ. పోతే ఈ సినిమాకి సంబంధించి సీతాలు సరైన ప్రేమనే ఎన్నుకుంది. తనను వాస్తవంగా, గాఢంగా ప్రేమిస్తున్నవాడ్నే ఎన్నుకుంది. మధ్యతరగతికి చెందిన మనుష్యు తిరస్కరించడానికి కొంత సంస్కారం అవసరం. ఆ సంస్కారం ఆమెకు వాస్తవ జీవితం అందచేసింది.

కథకు మంచి షాకింగ్ ముగింపు ఇచ్చారు. అలా వరిస్తే మధ్యతరగతి సంఘం ఆ సీతాలు స్థానంలో [illegible] ఇప్పుడే [illegible] వచ్చిన [illegible] నాళ్ళబిడ్డకి ([illegible]) పెళ్ళి చేస్తే దెబ్బేమీ [illegible] ప్రేక్షకులు [illegible] దేమీ లేదు.

సీతాలుకు పుట్టిన బిడ్డ తండ్రేమో మధు అనే యువకుడు. ఆమె [illegible] కాపురం చేయ బోయేదేమో మరో గ్రామీణునితో. కాబట్టి అది మామూలు ప్రేక్షకుల దృష్టితో చూస్తే కాస్త "యాంటీ సెంటిమెంటల్"గానే కనిపించొచ్చు. అయినా డైరెక్టర్ ధైర్యంగా మంచి ముగింపు ఇచ్చారు.

మరొక విశేషమేమిటంటే—కథ ప్రారంభంలో సీతాలు వాళ్ళ వూళ్ళో జ్యోతిష్కుని దగ్గరకెళ్ళి చిలకతో జోస్యం చెప్పించుకుంటుంది. చిలకమ్మ ముక్కుతో తీసిన అట్టలో, సీతాలు పట్నంలో ఒక పెద్దింటి యువకుడిని పెళ్ళాడబోతుందని రాసి వుంటుంది. ఆఖరుకు ఆ జోస్యం వట్టిదని కూడా తేలిపోతుంది. ఆ మేరకు వారఫలాలు, జ్యోతిష్యాలపైనా ఈ పిక్చర్ చిన్న దెబ్బ తీసింది.

చిలకమ్మ చెప్పిన మేరకు ఈ కథకు ముగింపు ఇవ్వడం డైరెక్టర్‌కు కష్టమేమీ కాదు. పైగా అదే తేలిక కూడా. అది అందరూ నడిచిన దారి కూడా.

ఆలోచిస్తే ఒక విషయం 'మధ్యతరగతి [illegible] ప్రేమిం[illegible] అభిప్రాయం. కాక [illegible] యువకునికి [illegible] కనిపిస్తే ఆమె ఎంత అందంగా వున్నా సాధారణంగా "వాడుకుందామే" అనుకుంటాడు తప్ప, హృదయస్ఫూర్తిగా ప్రేమించడం అరుదు. ప్రేమించినా పెళ్ళి చేసుకోడానికైనా అభ్యంతరాలుండొచ్చు *.

* సమర్పణ-చేగొండి హరిబాబు పర్యవేక్షణ-కె. బాలచందర్ నిర్మాత-చలసాని గోపి దర్శకుడు-ఈరంకి శర్మ

ఈ గాయానికి మందేమిటి?

పసుపులేటి రామారావు

గాయమైంది....
భరతమాత గుండెపై గాయమైంది.
'నీతి'నే మందు రాయాలట!
బడానాయకుల దగ్గరకెళ్ళా—
భారతమంటే ఎవరన్నారు!
కార్మికుల దగ్గరకెళ్ళా—
మేం హక్కుల సమ్మెగోలలో వున్నాం
తర్వాత చూద్దామన్నారు!
పన్నులు తీసేస్తే, మందులు
కొంటామన్నారు.
కవుల దగ్గరకెళ్ళా—
మందేసుకొని, మత్తులో దొర్లుతూ
'పో, పోవయ్యా' అన్నారు.
జవానుల దగ్గరకెళ్ళా—
మందు దట్టించిన
తుపాకి నిచ్చారు.
బాధతో దొర్లే భారతిని
కాల్చేయనా?
ఆ బాధను చూడలేని—

కథానిక

ఆఫ్రికాలో సమ్మె

కథకుడు సెంబెనె ఔస్మనె ఆఫ్రికా ఖండంలోని సెనెగల్ దేశీయుడు. రచయితగా స్థిరపడడానికి ముందర ఆయన జాలరి, రెండో ప్రపంచ యుద్ధంలో సైనికుడు, ఓడ కళాసి, కార్మిక సంఘ కార్యకర్త. ఆఫ్రికా సాంఘిక జీవన చిత్రణలో సిద్ధహస్తుడన్న పేరు ఈయనకున్నది. చాలా కథలూ, కొద్దిగా నవలలూ రాశారు. ఆఫ్రికన్ కార్మికవర్గ జీవిత చిత్రణలో ఈయనకు ప్రత్యేకమైన ఆసక్తి వుంది.

సూర్యాస్తమయం అవుతూంది. నిశ్చలంగా వున్న రైలు ఇంజన్ల మీదా, రైలు పెట్టెల మీదా, నిశ్శబ్దంగా వున్న వర్క్‌షాపుల షెడ్ల మీదా, తెల్లటి బంగళాల మీద, మట్టి ఇళ్ళ మీద, నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. దూరాన పోలీస్ బారెక్స్‌నుంచి విజిల్ వినిపించింది.

తీయిస్‌లో రైల్వే సమ్మె అలా ప్రారంభమైంది. నిరవధిక సమ్మె ఆ ప్రాంతంలో చాల మందికి ఇక్కట్లకు కారణం అయింది. అలాగే చాల మందిలో ఆలోచనలను రేకెత్తించింది. పాత అదిరోజులు పోయి, యంత్రాలు దేశాన్ని పాలిస్తున్న ఈ రోజుల్లో వెయ్యి మైళ్ళ పొడవునా వాటిని పనిచేయకుండా నిలిపివేయడంతో వాళ్ళకి తమ శక్తి ఏమిటో తెలిసింది. కానీ అదే సమయంలో తమ పరాధీనత కూడా వారికి తెలియవచ్చింది. యంత్రం నిజానికి తమలోంచి కొత్త మనుషుల్ని సృష్టిస్తోంది. యంత్రం వాళ్ళది కాదు. వాళ్ళే యంత్రానికి చెందినవాళ్ళు. దాన్ని నిలిపి వేయడంతో వాళ్ళకు ఈ విషయం తెలిసివచ్చింది.

రోజులు గడుస్తున్నాయి. ప్రతి ఇంట్లోనూ సరుకులు నిండుకుంటున్నాయి. దాచుకున్న డబ్బు హరించుకు పోతూంది, ఇంట్లో చిల్లి గవ్వలేదు అన్న వార్తలు మినహా మరే విధమైన సమాచారం లేదు. కొట్లో ఖాతా మీద సరకులు తెద్దామని వెడితే 'ఇప్పటికే మీకు చాలా బాకీ వున్నారు. మరి నా మాటేమిటి? నేను కొట్లో సరుకులు ఎలా పట్టుకు వస్తాననుకున్నారు? ప్రజల సలహా ఎందుకు పాటించరు? వెళ్ళి పనిలో ఎందుకు చేరరు?'' అన్న షావుకారు మాటలే ఎదురవుతున్నాయి.

మోపెడ్లు, సైకిళ్ళు, గడియారాలు, శుభ కార్యాలకోసం దాచుకున్న ఖరీదైన వస్తువులు ఒక్కొక్కటీ వడ్డీ వ్యాపారస్తుల వద్దకు చేరాయి. ఎక్కడ చూసినా ఆకలి. ఆడ, మగ, పిల్లలు చిక్కి శల్యం అవుతున్నారు అయినా సమ్మెదారుల ధైర్యం సడలలేదు. తరుచుగా సమావేశాలు జరిపారు. సమ్మె నాయకులు తమ కార్యకలాపాలు ఉధృతం చేశారు. లొంగి పోకూడదని శపథం పట్టారు.

రోజులు గడుస్తున్నాయి. వున్నట్టుండి అందరిని ఆశ్చర్యంలో ముంచెత్తుతూ రైళ్ళు నడవడం ప్రారంభించాయి. యూరప్‌నుంచి వచ్చిన ఇంజనీర్లు రైళ్ళను నడపడం మొదలు పెట్టారు. సైనికులు, నావికులు స్టేషన్ మాస్టర్లుగా, రైల్‌రోడ్ వర్కర్లుగా పనిచేయడం మొదలు పెట్టారు ప్రతి స్టేషన్ ముందు ముళ్ళ తీగెలు ప్రత్యక్ష మయ్యాయి. వాటి వెనుక సాయుధ కాపలాదార్లు రేయింబవళ్ళు కాపలా కాస్తున్నారు. సమ్మెదార్లలో భయం వ్యాపించింది. వాళ్ళలో కూడా అంతు తెలియని భయం కలిగింది. ఏమీ పాలు పోని పరిస్థితి ఎదురైంది. శ్వేతజాతీయులకు నల్లజాతి సంఖ్యా బలం చూచి భయం పట్టుకుంది. రెచ్చిపోయిన ఈ మూకల మధ్య తమ కొద్దిపాటి మందికి రక్షణ ఎక్కడా అని బెంబేలు పడ్డారు. ఇంత కాలంగా

మైత్రితో మెలుగుతున్న ఈ రెండు జాతుల వాళ్ళు పరస్పరం కలుసుకోవడం మానేశారు. పోలీసుల రక్షణ లేకుండా శ్వేతజాతి మహిళలు వీధుల్లోకి రావడం మానేశారు. నీగ్రో మహిళలు శ్వేత మహిళలకు తమ సామాన్ల అమ్మకం కూడా బందు చేశారు.

రోజులు గడుస్తున్నాయి. ఈ దేశంలో మగవాళ్ళకు లెక్కలేనంత మంది భార్యలుంటారు. మొదట్లో వీళ్ళనుంచి వచ్చే సహాయం పట్ల మగవాళ్ళకు ఏమాత్రం గురి వుండేది కాదు. కాని కొంత కాలానికి వీళ్ళు ఒక కొత్త సంగతి గ్రహించారు. ఖాళీ జేబులతో, మెడ వేళ్ళాడేసుకుంటూ మగాడు ఇంటికి రాగానే కనిపించేది వంటింట్లో రాజెయ్యని కుంపటి, దొంతరగా బోర్లించిన ఖాళీ అన్నం గిన్నెలు. పెళ్ళాం కౌగిట్లోకి చేరేవాడు ఆమె ఎన్నో పెళ్ళామైన సరే నీరసంగా వేళ్ళాడిపోయే భర్తల్ని చూసి, వాళ్ళకి ఏదో మార్పు రాబోతోంది అన్న భావం భార్యల్లో కలిగేది.

భర్తల జీవితాలకు చేరువైతే మరి పిల్లల మాటేమిటి?

ఈ దేశంలో వీళ్ళ సంఖ్య అపరిమితం. తమకు ఎంతమంది పిల్లలున్నారో ఇక్కడి వాళ్ళకు ఖచ్చితంగా తెలియదు. వాళ్ళు ఇప్పుడు పెరటిలో కాలుగాలిన పిల్లుల్లా తిరుగుతున్నారు కదా. గుంటలు పడ్డ కళ్ళతో అస్థి పంజరాల్లావున్న వీళ్ళు తల్లుల కొంగు గుంజుతూ హృదయ విదారకంగా వేసే ప్రశ్న ఒక్కటే, "అమ్మా ఇవాళైనా మనం అన్నం తింటామా?" అని. ఇలాంటి తల్లులు చంకన పిల్లల్ని వేసుకుని, ఎదిగిన పిల్లలు వెంట రాగా ఒక చోటికి చేరి "ఫలానా ఆవిడ ఇంటికి వెళ్ళి చూద్దాం, ఆవిడ ఇంట్లో ఏమైనా గింజలు మిగిలి వున్నాయేమో" అనుకుంటూ ఇంటింటికి బయలుదేరుతారు.

ఏమైనా ఇస్తుందేమో అనుకుంటూ ఆశపడి వెడితే, ఆ ఫలానా ఆవిడ "అమ్మా, నా దగ్గిర ఎక్కడవున్నాయి? నడవండి నేనూ మీతోనే వస్తాను" అంటూ తన బిడ్డను చంకన వేసుకుని బయలుదేరింది.

అలా ఇంటింటికీ వెడితే ఎక్కడో కొద్దిగా ఇంకా మంచి నీళ్ళు మిగిలివున్న ఇల్లు ఎదురయ్యేది. ఆ ఇంటావిడ ఓ గ్లాసు మంచినీళ్ళు ఇచ్చి "అన్నీ తాగేయకండి" అనేది.

రోజులు భారంగా గడుస్తున్నాయి. ఒక రోజు, ఒక స్త్రీ నడుం బిగించి కృతనిశ్చయంతో, "ఇవాళ నీకు తినడానికి ఏమైనా తెస్తాను" అంది.

నూతన పురుషుల్ని సృష్టించిన ఈ యుగం నూతన మహిళల్ని కూడా సృష్టించిందని మగవాళ్ళు అప్పుడు గ్రహించారు.

"భారత దేశంలాంటి దేశంలో అక్షరాస్యత లెక్కల ప్రకారం సాంస్కృతిక ప్రమాణాలను ఏవిధంగా నిర్ణయించినా, అది హాస్యాస్పద మవుతుంది—యీ సంగతి మనం మర్చిపోకూడదు. పత్రికలు దండిగా వున్న యీ ఆధునిక ప్రపంచంలో అక్షరాస్యత, ఏ విధంగానూ సంస్కృతికి హామీ నివ్వదు. చదవడం ఎలాగో తెలియక పోవడం, ఏది చదవాలో తెలియక పోవడం కంటే ఎంతో నయం.

"అంతులేకుండా జీవన ప్రమాణాలు పెంచాలన్న భావం నా కిష్టం లేదు. తృప్తికి ఎన్నడూ అవకాశం లేకుండా పోతుంది. [illegible]

సమీక్ష

రెండు చాలా మంచి పుస్తకాలు

1. దేవాలయాల మీద బూతు బొమ్మ లెందుకు ?

   తాపీ ధర్మారావు — వెల : 4 రూపాయలు

2. అతడు - ఆమె

   ఉప్పల లక్ష్మణ రావు — వెల : 12 రూపాయలు

ప్రతులకు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ - 520004

ఈ రెండూ మొదట పత్రికల్లో వచ్చి, తరవాత పుస్తకాలుగా వెలువడినవి — మొదటిది 1936 నుంచి ఆరు సార్లు, రెండోది పాతిక - ముప్పయ్యేళ్ళలో నాలుగు సార్లు. తెలుగులో యిది గొప్ప సంగతి కింద లెక్క. మనుషుల రుచులు, ప్రమాణాలు త్వరత్వరగా మారిపోతూ వున్నప్పుడు ఏ సరుకుకైనా కొన్నాళ్ళకి కాని, కొన్నేళ్ళకి కాని గిరాకీ తగ్గడమూ, అంతరించిపోవడమూ జరుగుతుంది తరచు. కాని యీ పుస్తకాలు మూడు-నాలుగు దశాబ్దాలుగా నిలిచి వున్నాయి, కాల ప్రవాహంలో కొట్టుకపోకుండా. అంతేకాదు, జిజ్ఞాస వున్నవాళ్ళూ, మంచి అభిరుచి వున్నవాళ్ళూ యీ పుస్తకాల్ని యీ నాటికీ తలుచుకుంటూనే వున్నారు. ఇటువంటి ఘనత ఏ సాహిత్యంలోనయినా చాలా కొద్ది పుస్తకాలకి మాత్రమే వుంటుంది.

ధర్మారావు గారి పుస్తకమైతే పెద్ద దుమారాన్నే రేపింది. దాని పేరులో వున్నదాని కన్నా పుస్తకం లోపల వున్న విషయం మరీ కష్టించింది. ఆదిలో దీనిని అతిగా పొగడే వాళ్ళో, అతిగా తెగడేవాళ్ళో వుండేవారు కాని, యిప్పటికీ సంగతి సందర్భాలాలో చించి పొగడ్డం కాని, తెగడ్డం కాని చేసేవాళ్ళు అరుదు.

ఈ పుస్తకం దేవాలయాల మీద బూతు బొమ్మ లెందుకున్నాయో చెప్పడమే కాదు. దేశదేశాలలో, మానవ నాగరికతా పరిణామ క్రమంలో, మానవ బుద్ధి వికసనం ప్రాథమిక దశలలో, యిప్పుడు చాటుమాటున జరుగుతున్న ఏవగించుకొనబడే విపరీత లైంగిక కార్యాలు పవిత్ర కార్యాలుగానే కాకుండా, బహిరంగ చర్యలుగానూ ఎలా వుండేవో ఉదాహరణలతోనూ (పౌండరీకం, కంచుకోత్సవం, అశ్వమేధం), ప్రమాణాలతోనూ వివరించింది యీ పుస్తకం. రాత చాలా రక్తిగా సాగడంవల్ల, నాగరికతా పరిణామం గురించి కుతూహలాన్ని, జిజ్ఞాసను రేకెత్తించవలసిన యీ పుస్తకం, చవకబారు సెక్సు సాహిత్యం చదివే ఉబలాటం వున్నవారిని, తక్కిన వాళ్ళని ఆకర్షించిన దానికంటె ఎక్కువగా ఆకర్షించింది. పుస్తక ప్రాచుర్యం హెచ్చడం, ప్రయోజనం తగ్గడం జరిగింది యిందువల్ల.

ప్రాచీన కాలానికీ, యిప్పటికీ విలువల్లో చాలా మార్పు వచ్చింది. ఆ కాలపు అనేక కార్యాలూ, ఆచారాలు యిప్పుడు ఆచరణలో లేనట్టుగానే, యీ పుస్తకంలోని సంగతులూ ఆచరణలో లేవు, వుండవలసినవి కావు ఆనాటి కన్న. యీనాటి మానవుడు ఎంతో ఎక్కువ జ్ఞాని, ఎక్కువ పరిపక్వ బుద్ధివున్న

సంఘ జీవి. తను జీవిస్తోన్న సంఘానికి తగ్గట్టు నీతి నియమాలు, కట్టుబాట్లు పెట్టుకుంటున్నాడు; కాలక్రమేణా యింకా పై స్థాయిని కల్పించుకుంటాడు.

* * *

'అతడు - ఆమె' చాలా పెద్ద పొడవు, వెడల్పులున్న విశాల చిత్రం, శిల్పమున్నూ. ఈ పుస్తకంలోని రెండు భాగాలు కాక, యిటీవల ఒక వార పత్రికలో తతిమ్మా కథ ధారావాహికంగా వచ్చింది. అదీ పుస్తకంగా వచ్చిందట.

ఈ నవలలోని 'అతడు' రెండు చేతుల్తో సంపాదిస్తోన్న మద్రాసు బారిష్టరు, 'ఆమె' కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తూ, ప్రేమ పెళ్ళి చేసుకున్నాక కేవలం గృహిణిగా వుంటున్నావిడ. వాళ్ళు ఎవరికివాళ్ళు విడిగా రాసుకుంటూన్న డైరీలు కథను నడిపించుకొంటూ పోతాయి. పెళ్ళి, చిన్న చిన్న తేడా లున్నా హాయిగా సాగిపోతోన్న సంసారమూ, ఆ తరవాత గాంధీగారి సత్యాగ్రహం ప్రభావంలో పడి 'ఆమె' తన మిల్లు నూలు బట్టలు తగలబెట్టి ఖద్దరు దీక్ష పుచ్చుకోవడంతో మొదలైన; కమ్యూనిస్టుల మీద బ్రిటిష్ గవర్నమెంటు నిషేధం తీసెయ్యడం (1942 జూన్) వరకూ యీ రెండు భాగాల్లో కథ సాగుతుంది. 'ఆమె'లో జాతీయ భావాలు పొంగులెత్తుతుంటే, 'అతడు' ప్రభుత్వం దృష్టిలో మంచివాడనిపించుకుని పరమపద సోపానపటంలో నిచ్చెన్లని ఎక్కెద్దామన్న ఆలోచన్లు ఎక్కువగా వున్న అసామీ.

నడుస్తోన్న చరిత్రని, పాత్ర చెడకండా యిముడ్చుకొని కథ సాగుతుంది. సమకాలీన సంఘటనల్ని కుటుంబ జీవితంలో పెనవేసి అల్లడం, తీర్థానికి తీర్థం ప్రసాదానికి ప్రసాదం అన్నట్టుగా కాకుండా, రెండూ కలిసి మెలిసి పోయేట్టుగా, ఎప్పటికప్పటికి ఆసక్తి పుట్టేటుగా కథని లాక్కెళ్లడం తేలిక పని కాదు. ఇటువంటి పనికి పూనుకొని పెద్ద పెద్దవాళ్ళే వెల్లికిల పడడం జరిగింది కాని లక్ష్మణరావు గారు కథ చెప్పుకపోవడంలో మంచి నేర్పరి.

ఆయన చేయి తిరిగిన కథకుడే కాదు— యింత పసందైన వాడుక భాషను రాసేవాళ్లు మన రచయితల్లో తక్కువ (గ్రాంధికపు రాళ్ళు ఎక్కడో కాని పంటి కింద పడవు.) వాడుక భాషని ప్రవాహంలా పరిగెత్తిస్తూ యింగ్లీషు వాసన వాక్యాలు రాయడమూ, కథనీ, దాని సబబు సందర్భాలనీ గాలికి వదిలేసి మాటిమాటికీ ఉపమానాలతోనూ, చమత్కారాలతోనూ రక్తి కట్టించడానికి నానా తంటాలూ పడడమూ 'అతడు-ఆమె'లో కనిపించవు. కథా కథనంలో నేర్పే కాదు, నిగ్రహమూ వుంది; శైలిలో బిగి, నుడికారమూ వున్నాయి.

గాలికి, ధూళికీ కొట్టుకపోకుండా నిలవ దొక్కుకొనే పుస్తకాలు యీ రెండున్నూ.

జనం చస్తే చస్తారు, ఆస్తులు భద్రంగా వుంటాయి

జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మధు లిమాయె నాయకత్వాన యిటీవల మాస్కోకు వెళ్ళిన భారతీయ ప్రతినిధి వర్గంతో సంభాషిస్తూ, సోవియట్ ప్రధాని కోసిగిన్ న్యూట్రాన్ బాంబును తయారుచేయడానికి అమెరికా జరుపుతోన్న సన్నాహాలను ప్రస్తావించి, ఆ బాంబు ప్రజలను చంపుతుంది గాని ఆస్తికి నష్టం కలిగించదని చెప్పబడుతోన్న సంగతిని తెలిపి; యిది పెట్టుబడిదారీ - విధానానికి సహజసిద్ధమైన ఆలోచనేననీ, జనం నాశనమై పోయాక, ఆస్తిని కాపాడడం ఎవరి కోసమని ప్రశ్నించారు, ('హిందూ', సెప్టెంబరు 10 వార్త)

* సంగ్రహ వార్తలు *

రష్యన్‌లో తెలుగు కథలు

తెలుగు కథల రష్యను అనువాద సంపుటి ఇటీవల మాస్కోలోని ప్రగతి ప్రచురణాలయం ప్రచురించింది. లక్షల ప్రతులలో ముద్రించబడి విశేష ప్రచారం పొందుతున్న భారతీయ భాషా కథా సంపుటాలలో ఇదొకటి. దీనిని తెనుగునుంచి పెత్రూనిచేవా రష్యను లోకి అనువదించారు. ఈ సంపుటిలో సుప్రసిద్ధ తెలుగు రచయితలు శ్రీ పాలగుమ్మి పద్మరాజు, మంజుశ్రీ, వాకాటి పాండురంగారావు, భానుమతీ రామకృష్ణ, త్రిపురనేని గోపీచంద్ మొదలైనవారి రచనలు వున్నాయి.

'సృజన,' 'జాగృతి' పునః ప్రచురణ

అత్యయిక పరిస్థితి కాలంలో మూయించి వేయబడిన విప్లవ రచయితల సంఘం మాస పత్రిక 'సృజన' ఆగస్టు నుంచీ మళ్ళీ ప్రచురణ అవుతోంది. అదే కాలంలో మూత పడిన జన సంఘం వారి పత్రిక 'జాగృతి' కూడా ఆగస్టు మాసంనుంచి వెలువడుతోంది.

కామన్వెల్తు కవిత్వ బహుమతి

1977 సంవత్సరానికి కామనె ల్తు కవిత్వ బహుమతి శ్రీ అరుణ్ కొలాట్కర్ వ్రాసిన "జెచూరి"కి లభించింది. బ్రిటన్ మినహా ఇతర కామన్వెల్తు దేశాల రచయితలు ఇంగ్లీషులో వెలువరించే తొలి కవితా సంపుటికి ఈ బహుమతి లభిస్తుంది

తెలుగులో తొలి కథానిక

తెలుగులో తొలి కథానిక ఎవరు వ్రాశారు అనే అంశం మీద విశాఖ సాహితీ సంస్థ ఆగస్టు నెలలో చర్చ జరిపింది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఉపాధ్యక్షులు శ్రీ పురిపండా అప్పలస్వామి తెలుగులో తొలి కథానిక వ్రాసినది గురజాడ అప్పారావుగా పేర్కొన్నారు. అధ్యక్షత వహించిన శ్రీ పోరంకి దక్షిణామూర్తి, ఆచంట సాంఖ్యాయన శర్మ గారి "లలిత" తొలి తెలుగు కథానిక అన్నారు.

తెలుగు శబ్ద సాగరం

తెలుగులో ఈనాటి వరకు వాడుకలోకి వచ్చిన మాటలన్నిటిని చేర్చి తెలుగు అకాడమీ ఒక సమగ్ర నిఘంటువును సిద్ధం చేస్తూంది. లక్షల మాటలుండే ఈ నూతన నిఘంటువు తెలుగు శబ్ద సాగరం పేరుతో మూడేళ్ళలో సిద్ధం చేయబడుతుందట.

చైనా సారస్వతం, శ్రీ వావిలాల ప్రశ్న

సర్వత్రా లభిస్తున్న చైనా సారస్వతాన్ని తెప్పించుకొంటూన్నందుకు తమను స్పెషల్ బ్రాంచి పోలీసులు ప్రోపార్మా పత్రం పూర్తిచేయాలని కోరినందుకు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అసమ్మతి తెలుపుతున్నారు. ప్రజాశక్తి సంఘం నిపుణులను చైనాకు పంపుతూ, చందాలు కట్టి చైనా పత్రికలు ధారాళంగా తెప్పించుకొంటున్న ఈ నాడు, తమ నుంచి ఈ ప్రోఫార్మా కోరడం కేంద్రంలోని జనతాప్రభుత్వపు ప్రభావమా, రాష్ట్రంలోని కాంగ్రెసు ప్రభుత్వపు ప్రభావమా అని ఆయన ప్రశ్నిస్తున్నారు.

రంప పితూరీ వీరేశలింగం గారి గురువు

రంప పరాయి మూక జొరరాని రహ
స్యపు(గొంప, కాన్స్టెబిల్
గుంపుల టొంప, కోయ దొరకూ్కటువ
దుంప, విరోధి గుండె వా
లంప, పితూరిదారుల గలంప(గ వచ్చెడు
తెల్లవారికిన్
కంపన నించి మించు తట కాపద జెసెడు
శంప గౌతమిన్॥

(తూర్పు గోదావరీ మండలమున నేజెన్సీ భాగమున ఎనుబదేళ్ళ క్రిందట రంప పితూరీ జరిగినది. అప్పుడు పన్నాల సీతారామబ్రహ్మ శాస్త్రుల వారు చెప్పింది (1822-1904). వీరు కందుకూరు వీరేశలింగము పంతులు గారి యాంధ్ర గీర్వాణ గురువులు.)

లేఖలు

మన సినీమాలు: సమీక్షలు

మీ సెప్టెంబరు సంచికలో, పత్రికలలో మన సినీమాల గురించి నిష్పాక్షిక సమీక్షలు రాక పోవడానికి ఒక దినపత్రికా సంపాదకుడు చెప్పిన కారణం ప్రకటించారు. ఈ కారణం అందరికీ తెలిసిన చిదంబర రహస్యం.

ఎంత చెత్త తెలుగు సినీమాపైనైనా భట్రాజు పొగడ్తలు కురిపించక పోతే, నిర్మాతలు ఆ పత్రికలకి అడ్వర్టైజ్‌మెంట్లు బంద్ చేస్తారు. వాటివల్లవచ్చే పైకం వొదులుకోడానికి సిద్ధపడి నప్పుడు మాత్రమే, సినీమా సమీక్షకులు తమ యిష్టప్రకారం రాయడానికి వీలవుతుంది. కాని అడ్వర్టైజ్‌మెంట్లు పైకం రానిదే, పత్రికలు నడవలేవు. మహా చిక్కయిన పరిస్థితి!

కాని అర డజనుకు మించని పెద్ద దినపత్రికలు, ఒక డజనుకు పైగావున్న పెద్ద వార, మాస పత్రికలు యీ లొంగుబాటు తత్వం వదులుకోవడం దుస్సాధ్యమేమీ కాదు. ఎంచేతనంటే పత్రికల్లో అడ్వర్టైజ్‌మెంట్లు, వార్తలు వేసుకోకండా సినీమాలు చెలామణీ కావు గాబట్టి. పత్రికలు కట్టుగా వుంటే సినీమాల గురించి అబద్ధాలు వ్రాయడం మానుకొని నిజాయితీగా వ్యవహరించవచ్చు. ఇది ఒకరి మీద ఒకరు ఆధారపడివున్న విషయమే గాని, ధర్మార్ధమేమీ కాదు. అయితే కనీసం పెద్ద పత్రికలయినా అబద్ధాల అమ్మకం మానుకుని, ప్రజలలో తప్పుడు అభిరుచులు రేకెత్తించే పాపం యికనైనా చేయడం మానుకుందామన్న తీర్మానానికి రావాలి. ఇందుకు పత్రికల నిర్వాహకులు సమావేశం కావడమో, యితరత్రా కూడబలుక్కోవడమో చేయాలి. ఇందుకు సాధ్యమైనంత ఎక్కువగా పత్రికలు పూనుకుంటే గాని యివ్వ డున్న అబద్ధాల అమ్మకం ఆగదు, తెలుగు సినీమాల అధ్వాన్న పరిస్థితి మారదు.

ఒక దినపత్రిక సంపాదకుడు అడ్వర్టైజ్‌మెంట్ల ప్రలోభం గురించి నసుగుతూ చెప్పినా యిప్పటి పరిస్థితిలో (దుస్థితిలో) అది పిల్లికి

భేషైన సలహా

"చూడవయ్యా నే నిప్పుడేం చేయాలో చెప్పు" ఒక భయపడిపోయిన గిరిజనుడు రచ్చబండ మీది ఓ వృద్ధు నుద్దేశించి అడిగాడు.

"పోయిన రాత్రి నా అరికాల్లో ఓ గాజు ముక్క గుచ్చుకొన్నట్లు నాకో కల వచ్చింది. మరిప్పుడేం చేయాలో నాకేమీ పాలుపోవడం లేదు. ఆ ముళ్ళపొదలోకి నే నెందుకెళ్ళానో ఏమిటో."

ముసలాడు అతను చెప్పింది శ్రద్ధగా విని, "ఈ రాత్రి నీవు పడుకోబోయే ముందు కాళ్ళకి బూట్లు వేసుకో. లేకుంటే నీ వళ్ళు కది తగలవచ్చు".

గంట కట్టడం అంత పని మరి. ఎలక లేమి చేస్తాయో చూద్దాం.

ఒక ప్రేక్షకుడు **విజయవాడ**

అభ్యుదయకు

'వికాసం'కి వచ్చే నిన్ను చాలా రోజులుగా చూస్తున్నాను. మొన్నమొన్ననే సమగ్రమైన పత్రికగా రూపుదిద్దుకుని వచ్చిన నిన్ను చూస్తే చాలా ఆనందం కలిగింది. నూటికి నూరు శాతం అసలు సిసమైన సాహితీ వేదికగా నువ్వు కనిపించడం చాలా సంతృప్తి నిచ్చింది. మంచి పత్రికలు లేని లోటుని నువ్వు తీర్చగలిగేవని నేనంటే అది అబద్ధం కాదు. నాణ్యం. ప్రమాణాలూ కాపాడుకోడమే కాకుండా పెంచాలి. అనుక్షణం పెరుగుతూనే వుండాలి. నీతో స్నేహం చెయ్యాలన్న కోరికతో నా మొదటి కానుకగా నేను రాసిన 'ఆశానాదం' అనే కవితని నీకు పంపిస్తున్నాను.

స్వామి **బరంపురం**

నూతన పరిస్థితులు

ఎన్నికల తరువాత ఏర్పడిన నూతన పరిస్థితులను ప్రజలే కాదు, రచయితలు, సకల కళాకారులూ—ముఖ్యంగా అభ్యుదయ కాముకులు గమనించ వలసిందిగా మనవి చేస్తున్నాను. నా విజ్ఞప్తి అభ్యుదయ, విప్లవ రచయితలకు ముఖ్యంగా వర్తిస్తుంది. దేశ స్థితిని గురించీ, దాని అభ్యుదయం గురించీ ఎవరి అభిప్రాయాలను వా రుంచుకోవచ్చు. కాని ఒకరినొకరు తెగనాడు కోవడం తగ్గించి, అందరికీ శత్రువులైన అభివృద్ధి నిరోధకులను అరికట్టి, ప్రగతి మార్గాన్ని సుగమం చేసేందుకు, అంగీకృత విషయాలపైని కలిసి పనిచేయడం, సహకరించుకోవడం చేయాలి.

పి. ఆర్. రావు హైదరాబాద్

స్వీకారం

1. మాయదారి దేవుడు 2. వేదాలలో ఏమున్నది? 3. మూఢాచారాలు-భౌతికవాదం. రచయిత కొడవటిగంటి కుటుంబరావు

మొదటిది ఒక రూపాయి. తక్కినవి ఒకొక్కటి 75 పైసలు. ప్రతులకు : ఎన్. వి. సత్యనారాయణ మూర్తి, సమత, బ్రాహ్మణ వీధి, విజయవాడ-520001

యువజన

చదవండి! చదివించండి!
చందాదార్లుగా చేరండి!
* సామాజిక దురన్యాయాలపై సంధించిన పరశువు!
* తెలుగు యువజనుల సమర శంఖారవం.
(విద్యార్థి-యువజన మాసపత్రిక)
హిమాయత్ నగర్
హైదరాబాద్-500029
సాలు చందా రూ. పది
విడి ప్రతి రూపాయి

వీచిక

ప్రగతిశీల సాహిత్య మాసపత్రిక
సంపాదకుడు : గజ్జల మల్లారెడ్డి
సం. చందా : రూ. పది; విడిప్రతి రూపాయి
చిరునామా : 1-8-42/1 చిక్కడపల్లి,
హైదరాబాద్-500029

నవంబరు సంచికలో :

నిజాం కొలువులో
ప్రసిద్ధ ఉర్దూ విప్లవ కవి
జోష్ మలీహాబాదీ వింత అనుభవాలు

అక్టోబరు 2 (ఆదివారం) గోష్ఠి :

బహుమతులు పొందిన
మూడు నవలల సమీక్ష

*

నవంబరు 6 (ఆదివారం) సభ :

కథానికా పఠనం

స్థలం: పొట్టి శ్రీరాములు స్మారక మందిరం
ప్రారంభం: సాయంత్రం 6 గంటలకు
అందరికీ స్వాగతం



Edited and Published by T. Venkataramiah, at 15, Arulammal Street, Mardas-600017 and Printed at Sri Venkateswara Printers, Madras-600021